



# సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229



రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక

మీలో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
99493 60937,
9100900931



ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 29 ఎడిటర్ : పాలగోని రాజేష్ గురువారం 27 -03-2025 పేజీలు : 8 వెల : 4-00




2లో

## కెసిఆర్ హయాంలో విద్యావ్యవస్థ మెరుగు


- కేంద్రగణాంకాలే ఇందుకు నిదర్శనం
-మండలిలో ఎమ్మెల్సీ కవిత

## రేపటి నుంచి ఎండల తీవ్రత

- రాష్ట్రంలో ఎండల తీవ్రత శుక్రవారం నుంచి మరింతగా పెరగనుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.
- తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41-42 డిగ్రీలకు చేరే అవకాశం



# బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్




### అసెంబ్లీ సాక్షిగా ఫిరాయింపులకు సీఎం అభయం

### కేసు సుప్రీంకోర్టులో ఉండగానే ప్రకటించిన ముఖ్యమంత్రికోర్టు పరిధిలోని అంశాన్ని ఎలా ప్రస్తావిస్తారు?



- పార్లమెంటరీ రూల్స్‌ని సీఎం ఉల్లంఘించారు
- అసెంబ్లీలో బీఆర్ఎస్ పాయింట్ ఆఫ్ ఆర్డర్
- సుప్రీంకోర్టు కన్నా గొప్ప అనుకుంటున్న రేవంత్
- ఆ వ్యాఖ్యల్ని కోర్టు దృష్టికి తీసుకెళ్తాం: కేటీఆర్అధ్యక్షా!..
- ఎమ్మెల్సీ కవితకు బెయిల్‌పై సుప్రీం తీర్పును తప్పుబట్టిన రేవంత్
- అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహంతో తప్పయిందని ఒప్పుకోలు
- సీఎం రేవంత్‌రెడ్డి కామెంట్స్‌పై కేటీఆర్ సీరియస్
- వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చట్టసవరణకు బిల్లు
- ఆన్‌లైన్ గేమ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం
- శాంతిభద్రతలపై కొందరు అడ్డగోలు వ్యాఖ్యలు

మిగతా 2లో

హైదరాబాద్,**సాయి సూర్య** బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇటీవల యాప్స్ వల్ల జరుగుతున్న అనర్థాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు తాము అధికా ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. అందుకే తమ ఏడాదికి పైగా పాలనలో ఎలాంటి ఘటనలు లేవని చెప్పారు. ఈ మేరకు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. వీటిని నిరోధించడానికి స్పెషల్ ఇన్వేస్టిగేషన్ టీం సిట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు.

# అసెంబ్లీలో ప్రతిపక్షం గొంతు నొక్కుస్తున్నారు

- సభా నిబంధనలకు విరుద్ధంగా సిఎం ప్రకటన
- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై జడ్జిమెంట్ ఎలా ఇస్తారు
- అందుకే సభనుంచి వాకౌట్ చేశామన్న హరీష్ రావు



హైదరాబాద్,**సాయి సూర్య**

పార్టీ మారిన ఎమ్మెల్యేలు వాపస్ పోతారనీ డౌట్ వచ్చిందేమో.. అందుకే ఉప ఎన్నికలు రావని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడాడని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో చిట్ చాట్ చేశారు. సుప్రీంకోర్టులో పెండింగులో ఉన్న పార్టీ ఫిరాయింపుల విషయమై నిబంధనలకు విరుద్ధంగా సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారు. ముఖ్యమంత్రి సభలో మాట్లాడింది పూర్తిగా

మిగతా 2లో

### లోక్‌సభలో ప్రతిపక్ష

# గొంతు నొక్కే కుట్ర

స్పీకర్ సభ నడిపే తీరు ఇది కాదు
మీడియాతో విపక్షనేత రాహుల్



మిగతా 2లో

# రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం

### అసెంబ్లీలో స్పష్టం చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- 30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం
- త్వరలోనే కార్డుదారులకు మరిన్ని నిత్యావసర సరుకులు
- మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక ఆధారంగా చర్యలు
- తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మించి తీరుతాం





హైదరాబాద్,మార్చి26 **సాయి సూర్య** : రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం ఇస్తామన్న హామీని అమలు చేయబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డుదారులతో కలసి అందరికీ దీనిని వర్తింప చేస్తామని అన్నారు. త్వరలోనే ఇతర నిత్యావసర వస్తువులను కూడా కార్డుదారులకు అందిస్తామని ప్రకటించారు. దేశంలోనే తొలిసారిగా ఈ నెల 30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరాకు శ్రీకారం చుడుతున్నట్లు-ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

మిగతా 2లో



2లో

# భూభారతిపై వాడీవేడి చర్చ

- భూభారతి కాదు..భూహారతి అన్న పల్లా
- ధరణి పేరుతో బిఆర్ఎస్ దగా చేసింది
- అందుకే ధరణిని బంగాళాఖాతంలోకి విసిరాం
- పల్లా వ్యాఖ్యలకు భట్టి ఘాటు సమాధానం
- వచ్చే ఎన్నికల్లో ధరణితో వెళ్లాలని పొంగులేటి సవాల్

## కెసిఆర్ హయాంలో విద్యావ్యవస్థ మెరుగు

హైదరాబాద్,మార్చి26 :తెలంగాణ శాసనమండలిలో రాష్ట్రంలోని విద్యా వ్యవస్థపై జరిగిన స్వల్పకాలిక చర్చలో ఎమ్మెల్సీ కవిత ముఖ్యమైన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ హయాంలో విద్యావ్యవస్థ నాశనం అయిందని ప్రచారం చేసిన వారికి కేంద్ర ప్రభుత్వ గణాంకాలే సమాధానమని ఆమె పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో వెల్లడించిన గణాంకాల ప్రకారం, గత పది సంవత్సరాల్లో తెలంగాణలో విద్యా వ్యవస్థ మెరుగుపడింది. ప్రభుత్వ పాఠశాలల సంఖ్య గణనీయంగా పెరిగిందని, ప్రైవేట్ పాఠశాలల సంఖ్య తగ్గిందని కేంద్ర గణాంకాలే చెబుతున్నాయని కవిత వ్యాఖ్యానించారు. 2014-15 నాటికి తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల సంఖ్య 29,268 కాగా, 2023-24 నాటికి ఈ సంఖ్య 30,022కి పెరిగింది. ఇది ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి నిదర్శనమని కవిత తెలిపారు. 2014-15లో రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల సంఖ్య 15,069 ఉండగా, 2023-24 నాటికి 12,126కి తగ్గిపోయింది. దీని అర్థం, ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కేసీఆర్ పాలనలో విద్యావ్యవస్థ బలోపేతమైందని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి వల్ల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు మొగ్గుచూపారని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బోధన ప్రమాణాలు మెరుగుపడటంతో ప్రైవేట్ పాఠశాలలపై ఆధారపడే అవసరం తగ్గిందని ఆమె స్పష్టం చేశారు.

తెలంగాణలో విద్యావ్యవస్థ నాశనం అయ్యిందని దుష్ప్రచారం చేసినవారికి కేంద్ర గణాంకాలే సమాధానమని ఎమ్మెల్సీ కవిత తేల్చిచెప్పారు. ప్రభుత్వ పాఠశాలల సంఖ్య పెరగడం, ప్రైవేట్ పాఠశాలల సంఖ్య తగ్గిపోవడం విద్యా రంగంలో తెలంగాణ సాధించిన పురోగతికి నిదర్శనమని ఆమె అన్నారు.

## రేపటి నుంచి ఎండల తీవ్రత

హైదరాబాద్, మార్చి 26 రాష్ట్రంలో ఎండల తీవ్రత శుక్రవారం నుంచి మరింతగా పెరగనుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41-42 డిగ్రీలకు చేరే అవకాశం ఉందని తెలిపింది. ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం, ఆసిఫాబాద్, నిర్మల్, ములుగు, జగిత్యాల, మంచిర్యాల, భూపాలపల్లి, పెద్దపల్లి, కరీంనగర్, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్,

హన్మకొండ, వరంగల్, నల్గొండ, జనగాం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో 40-42 డిగ్రీల మధ్య గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఇక బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీతారామపురంలో అత్యధికంగా 40.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం

అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజీ అంశంలో విజిలెన్స్ నివేదిక వచ్చిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

ఎన్డీఎస్ఏ తుది నివేదిక వచ్చిన తర్వాత మరమ్మతుల విషయంపై దృష్టిసారిస్తామన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు లేవనెత్తిన అంశాలపై మంత్రి వివరణ ఇచ్చారు. కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. డీపీఆర్‌లో షీట్ పైల్స్ ఉంటే.. నిర్మాణంలో సీకెంట్ పైల్స్ వాడారని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం దురదృష్టకరమని.. ప్రపంచస్థాయి నిపుణులను భాగస్వామ్యం చేసి సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు ఉత్తమ్ తెలిపారు. ప్రమాదం జరిగిన 3 గంటల్లోపే తాను అక్కడికి వెళ్లినట్లు చెప్పారు. సీఎం రేవంత్ కూడా రెండు రోజుల క్రితం దీనిపై సమీక్షించి సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారన్నారు. సొరంగ ప్రమాదం తాత్కాలికంగా వచ్చిన ఎదురుదెబ్బ మాత్రమేనని.. ఎస్ఎల్‌బీసీ పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక, సాంకేతిక పరిశీలన కొనసాగుతోందని తెలిపారు. వీలైనంత త్వరగా పనులు చేపడతామన్నారు. తక్కువ ఖర్చుతో త్వరితగతిన ఎక్కువ ఆయకట్టుకు నీరిచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

## భూభారతిపై వాడీవేడి చర్చ

హైదరాబాద్,మార్చి26 తెలంగాణ అసెంబ్లీలో 'భూ భారతి'పై వాడీవేడి చర్చ జరిగింది. భూభారతిపై అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది.. ధరణిలో వివరాల ఆధారంగానే ఇప్పటికీ పథకాలు అమలు చేస్తున్నారని.. ఇది భూభారతి కాదు భూహారతి అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విపక్ష బిఆర్ఎస్ ఆరోపణలను అధికార పక్షం ఘాటుగా తిప్పికొట్టింది. ధరణి పేరుతో ప్రజల భూములను లాక్కున్న దుర్మార్గాలను అడ్డుకున్నామని తెలిపింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమా, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క కలం పోటుతో భూమిపై హక్కులు లేకుండా చేసిన దుర్మార్గమైన చట్టం ధరణి అని భట్టి విక్రమార్క అన్నారు. ఆ చట్టాన్ని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పామని.. అలానే చేశామని చెప్పారు. ధరణిపై ప్రజలు గట్టి తీర్పు ఇచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అంతకుముందు పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది భూ భారతి కాదని.. భూ హారతి అని ఆరోపించారు. జమాబందీ పేరుతో ప్రభుత్వం మరో దుకాణం తెరిచిందని విమర్శించారు.ఇప్పుడు జమాబందీ ఎందుకో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలపై భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి సత్యదూరమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. దున్నేవాడిదే భూమి అనేది సాయుధ పోరాట స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం భూములపై హక్కులు కల్పించిదన్నారు. కానీ బిఆర్ఎస్ ధరణిపేరుతో సామాన్యుల భూములను కాజేసిందని అన్నారు. వారికి భూమిపై హక్కులు లేకుండా చేసేందుకు ధరణిని తీసుకుని వచ్చారని, ఎందరో భూములు మాయమయ్యాయని అన్నారు. అందుకే ధరణిని బంగాళాఖాతం లో వేస్తామని చెప్పాం.. వేసి చూపామని అన్నారు. అందుకు ప్రత్యమ్నాయంగా 'భూ భారతి' పేరిట కొత్త చట్టం తీసుకొచ్చి ప్రజలకు రక్షణ కల్పించామని అన్నారు. ధరణిని బంగాళాఖాతంలో వేయాలనే ప్రజలకు మాకు అధికారం కట్టబెట్టారని భట్టి విక్రమార్క అన్నారు.

# అసెంబ్లీలో ప్రతిపక్షం గొంతు నొక్కుస్తున్నారు

(మొదటి పేజి (తరువాయి)

అసెంబ్లీ పార్లమెంట్‌వ్యవస్థకు విరుద్ధం. కోర్టులో పెండింగులో ఉన్న విషయాలను చట్టసభల్లో మాట్లాడకూడదని పార్లమెంటరీ ప్రొసీజర్ బుక్‌లో స్పష్టంగా ఉంది. కోర్టు పరిధిని అధిగమించి ముఖ్యమంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టులో కేసు పెండింగులో ఉన్నా కూడా ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఈ విషయంపై జడ్జిమెంట్ ఇచ్చాడు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు డిస్ క్వాలిఫై కారు, ఉప ఎన్నికలు రానే రావు అని జడ్జిమెంట్ ఇచ్చారు. ముఖ్యమంత్రి తన పరిధిని దాటి సుప్రీంకోర్టులో ఉన్న విషయం మీద మాట్లాడడం అసెంబ్లీ ప్రివిలేజ్ కిందకే వస్తుంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. అందుకే తాము సభలో అభ్యంతరం చెప్పామని, నిరసనగా వాకౌట్ చేశామని అన్నారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ కింద నేను చెప్పే ప్రయత్నం చేస్తే మధ్యలో నా మైక్ కట్ చేశారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేశాం. సలహాలు ఇవ్వాలంటే ఇవ్వచ్చని ముఖ్యమంత్రి చెప్పారు, కానీ సలహాలు ఇవ్వడానికి మైక్ ఇవ్వాలని కోరితే ఇవ్వలేదు. ప్రతిపక్షం గొంతు నొక్క ప్రయత్నం చేస్తున్నారు. తక్కువ సభ్యులు ఉన్నవారికి మైక్ ఇస్తున్నారు, మాకు ఇవ్వడం లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బెట్టింగ్ యాప్స్ బ్యాన్ చేస్తూ వచ్చింది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల పాలనలో బెట్టింగ్ యాప్స్‌ని కంట్రోల్ చేయడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో ప్రతి మూడు గంటలకు ఒక అత్యాచారం, ఆరు గంటలకు ఒక హత్య జరగుతున్నది. లా అండ్ ఆర్డర్ మెయిన్టైన్ చేయడంలో ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఫెయిలయ్యారు. ఒకరోజే హైదరాబాద్‌లో రెండు అత్యాచార ఘటనలు, రెండు హత్యలు జరిగాయి. హైదరాబాద్‌లో 50 శాతం సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. పెట్టిన సీసీ కెమెరాలును మెయింటైన్ చేయడంలో ఫెయిల్ అయ్యారు. పోలీసులకు ఆత్యాధునిక వాహనాలు మేం కొనిస్తే మీరు డీజిల్ పోయించే పరిస్థితిలో కూడా లేరు. పోలీస్ చరిత్రలో పోలీసు కుటుంబాలను పోలీసుల చేత అరెస్టు చేయించిన ఘనుడు సీఎం రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు విమర్శించారు. అమనగల్‌లో ముఖ్యమంత్రి భూముల కోసం నాలుగు లైన్ల రోడ్లు రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్ ఉండగా మరో రోడ్డు ఎందుకని ప్రశ్నించారు. రూ. 5000 కోట్లు- ఖర్చుపెట్టి 10 లైన్ల రోడ్డు ఎందుకు వేస్తున్నావ్. ఉద్యోగులకు పెన్షనర్లకు ఇవ్వడానికి డబ్బులు లేవని చెబుతూనే రూ. 5000 కోట్లతో అత్తగారి ఊరికి రోడ్లు వేస్తారా? అని ప్రశ్నించారు. జానారెడ్డి గారిని ఆదర్శంగా తీసుకోండి అన్నారు సీఎం. ఎమ్మెల్యేల నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏసీడీపీ నిధులు ఇవ్వాలని కోరితే వెంటనే కేసీఆర్ వచ్చారు. మీరు కూడా ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గం అభివృద్ధి కోసం ఏసీడీపీ నిధులు ఇవ్వండని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు భూములమ్మితే బొంద పెట్టడానికి కూడా స్థలం మిగలదు అని చెప్పి.. ఈరోజు అసెంబ్లీ సాక్షిగా భూముల అమ్మకాన్ని సమర్థిస్తున్నారు. గచ్చిబౌలిలోని 400 ఎకరాలను బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాడి కాపాడింది.. మీరు అధికారంలోకి వచ్చాక కోర్టు తీర్పు వచ్చిందని, వాటిని కాపాడకుండా అమ్మితే ఎలా అన్నారు

## బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్

(మొదటి పేజి (తరువాయి)

బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. మన పరిధిలో విచారణ జరిపిస్తే సమస్యకు సరైన పరిష్కారం దొరకదన్నారు. ఈ కేసులో శిక్షపడేలా ప్రత్యేక చట్టం చేస్తామని కూడా అన్నారు. బెట్టింగ్ యాప్ ల వల్ల ఎంతోమంది బలైపోతున్నారని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. నేరం అంతర్జాతీయ స్థాయిలో జరుగుతోందన్నారు. గుట్కా నిషేదం పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్ చేసిన వాళ్లను విచారిస్తే సరిపోదు.. బెట్టింగ్ యాప్ నిర్వాహకులపై కూడా కఠిన చర్యలు ఉండాలన్నారు. మమ్మల్ని చంపుతారని కోర్టులో పిటిషన్ వేసినా వామనర్ రావు దంపతుల ప్రాణాలు దక్కలేదన్నారు. వామన్ రావు హత్య ఆరోపణలు ఎదుర్కొన్న వాళ్లను తప్పించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గంజాయి మత్తులో సింగరేణి కాలనీలో ఆరేళ్ళ చిన్నారిని దారుణంగా హత్య చేశారని చెప్పారు. శాంతి భద్రతలపై కొందరు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని సిఎం మండిపడ్డారు. పెట్టుబడుదారులకు రక్షణ కల్పించినప్పుడే పెట్టుబడులొస్తాయని చెప్పారు. తెలంగాణ అభివృద్ధిపై యాసిడ్ దాడులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రం దివాళా తీస్తేనే మంచిదనేటట్లు కొంతమంది వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాము వచ్చిన తర్వాత ఏక్కడైన గొడవలు జరిగాయా? అని రేవంత్ ప్రశ్నించారు. ఈ క్రమంలో జూదాల పట్ల కఠినంగా ఉండాలని అనుకుంటున్నామని అన్నారు. ఆన్ లైన్ బెట్టింగ్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు.

విమర్శల జోలికి పోను.. ఆన్‌లైన్ రమ్మి.. బెట్టింగులపై కఠినంగా ఉంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. వచ్చే సమావేశాల్లో ఆ÷-లనైన్ బెట్టింగులుపై చట్ట సవరణ చేస్తామన్నారు. గుట్కా నిషేధిత పదార్థాలు మార్కెట్లో కి వచ్చాయి. వీటిపై కూడా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఇప్పటికే బెట్టింగ్ యాప్స్ ప్రచారం చేసే వారిని పిలిచి విచారిస్తున్నాము. దానితో పరిష్కారం కాదు. బెట్టింగ్ యాప్స్ నిర్వహిస్తున్న వారు.. బాధ్యులను కూడా విచారించాలన్నారు. దీనికోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీ-ం వేస్తున్నాం. ప్రకటనలు చేసినా.. నిర్వహణలో భాగస్వామ్యం ఉన్న.. కఠినంగా వ్యవహారం ఉంటుందని సభలో సిఎం రేవంత్ ప్రకటించారు. నేరాలు చెప్పి జరగవు. నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటుంది ప్రభుత్వం. న్యాయవాదుల హత్య.. వెటర్నరీ డాక్టర్ హత్యలు గతంలో చూశాం. నడి బజారులో న్యాయవాదులను చంపిన వారిపై సీబీఐ విచారణకి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సుప్రీం కోర్టుకు చెప్పినట్లు వెల్లడించారు. ఆరేళ్ల అమ్మాయిని సైదాబాద్ లో చంపితే అనాడు సర్కార్ పట్టించుకోలేదు. జూబ్లీహిల్స్ లో మైనర్ బాలిక రేప్ కేసు.. దాంట్లో బీఆర్ఎస్ నాయకుడు ముద్దాయి. మాజీమంత్రి కొడుకుపై ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి ఘటనల్లోని బాధితుల పట్ల సానుభూతితో ఉండాలి. కానీ ప్రతిపక్షం.. ప్రభుత్వమే చేయిస్తుంది అన్నట్టు మాట్లాడు తున్నారు అని సీఎం రేవంత్ మండిపడ్డారు. ఇకపోతే ధరల నియంత్రణలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా ఉంది. 85 శాతం సొంత పన్నుల వసూళ్లతో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. కడుపునిండా విషం పెట్టుకొని ఎందుకు మాట్లాడుతారని ఘాటుగా స్పందించారు.

## లోక్‌సభలో ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్ర

న్యూఢిల్లీ,మార్చి26లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ స్పీకర్ ఓం బిర్లా తీరుపై మండిపడ్డారు. స్పీకర్ సభ నడుపుతున్న తీరు సరిగ్గా లేదని, ఇది అప్రజాస్వామికమని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నిసార్లు అభ్యర్థించినా స్పీకర్ తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడంలేదని రాహుల్ ఆరోపించారు. రాహుల్ గాంధీ బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. 'సభలో ఏం జరుగుతుందో నాకు తెలియదు.

నాకు మాట్లాడే అవకాశం ఇవ్వమని స్పీకర్‌ని ఎన్నిసార్లు అభ్యర్థించినా.. నాకు మాట్లాడేందుకు మైక్ ఇవ్వడం లేదు. సభను నడిపే పద్ధతి ఇది కాదు. ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ నా గురించి అసత్యాలు మాట్లాడుతున్నారు. సభను పదేపదే వాయిదా వేస్తున్నారు. ఇదంతా ఎందుకు? నేను మాట్లాడేందుకు లేచి నిలబడడానికి ప్రయత్నించినప్పుడల్లా ఆయన లేచి వెళ్లిపోతున్నారు. సభలో మాట్లాడేందుకు ప్రతిపక్షసభ్యులకు మైక్ ఇవ్వాలి కదా. ఇవ్వడం లేదు. మేం ఏం చెప్పాలో అది చెప్పనివ్వడం లేదు. నేను ఏం చేయలేదు. నిశ్శబ్దంగా కూర్చున్నాను. ఒక్కమాట మాట్లాడలేదు. 7-8 రోజులుగా నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. ప్రధాని కుంభమేళా గురించి మాట్లాడారు. ఆ సమయంలో నేను నిరుద్యోగం గురించి మోడీని ప్రశ్నించాలని అనుకున్నాను.

కానీ స్పీకర్ నాకు ఆ అనుమతి ఇవ్వలేదు. స్పీకర్ విధానం ఏంటో నాకు తెలియదు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని రాహుల్ ధ్వజమెత్తారు. లోక్‌సభలో తాను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేస్తున్న స్పీకర్ ఓం బిర్లా తనకు మైక్ ఇవ్వడం లేదని రాహుల్ గాంధీ స్పీకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ

- ఆనాడు మాకు మాట్లాడే అవకాశమే ఇవ్వలేదు
- రేవంత్ మంచోడు కాబట్టే..మీరు మాట్లాడుతున్నారు
- అసెంబ్లీలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఘాటు విమర్శలు

హైదరాబాద్,మార్చి26 అధికారంలో ఉన్న పదేళ్లు బీఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. ఆనాడు విపక్ష సభ్యులను కనీసం మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వలేదన్నారు. అంతేగాకుండా విపక్షమే లేకుండా చేయాలని కుట్ర చేశారని మండిపడ్డారు. తెలంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి



మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టే బీఆర్ఎస్ నేతలు ఇంకా ప్రశాంతంగా ఫామ్ హౌజ్‌లో ఉన్నారని లేదంటే.. నిన్నటి దాకా ఒక లెక్క ఇప్పటి నుంచి ఒక లెక్క అనేలా పరిస్థితి ఉండేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో 8 వేల హత్యలు.. లక్ష దొంగతనాలు జరిగాయని.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన అహంకారంతో సాగిందని.. తప్పుడు నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని అన్నారు.

## పాస్టర్ మృతిపై లోతైన విచారణ

**హోంమంత్రి అనిత వెల్లడి**



రాజమండ్రి,మార్చి 26పాస్టర్ పగడాల.ప్రవీణ్ మృతిపై లోతైన విచారణ చేయిస్తున్నామని హోం మంత్రి అనిత వెల్లడించారు. డీఎస్పీ స్థాయి పోలీసు అధికారుల కమిటీ విచారణ చేపట్టిందని తెలిపారు. ప్రభుత్వం పారదర్శకంగా ఈ ఘటనపై దర్యాప్తు చేస్తోందన్నారు. రాజమండ్రిలో పాస్టర్ ప్రవీణ్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహిస్తున్నామని అన్నారు. దీనిని కేవలం యాక్సిడెంట్‌గా మాత్రమే పరిగణించటం లేదని హోం మంత్రి స్పష్టం చేశారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లోనూ దర్యాప్తు జరుగుతోందన్నారు. రాజకీయంగా, మతపరంగా విద్వేషాలు రగిల్చేలా వ్యవహరించొద్దని ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తోందన్నారు. ప్రమాదవశాత్తూ ఈ ఘటన జరిగిందా ? ఏమైనా ఇం-టె-న్షన్ ఉందా ? అన్న దానిపైనా విచారణ చేస్తున్నామన్నారు. అనుమానాస్పద మృతిగానే ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామన్నారు. ఘటనా స్థలికి సమీపంలో కాల్ డేటా రికార్డులు కూడా తీసుకుంటు-న్నామన్నారు. దర్యాప్తు విషయంలో ఎవరికీ ఎలాంటి అభద్రతా భావన అవసరం లేదని హోం మంత్రి తెలిపారు.

# చింతపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మికంగా తనిఖీ

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.





చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 26చింతపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్. శ్రీదేవి ఎలాంటి ఆపరేషన్లు లేకుండా నార్మల్ గా మహిళ గర్భిణీ స్త్రీలకు డెలివరీ చేస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం ఓ గర్భిణీ మహిళలకు నార్మల్ డెలివరీ చేయించారు. పండంటి బిడ్డకు జన్మనిచ్చిన ఆ తల్లి ఎంతో సంతోషంగా ఉన్నారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్ళింది. దీంతో నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి బుధవారం చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిసరాలను పరిశీలించి ఔట్ పేషెంట్, ఒపీ గర్భిణీలకు అందిస్తున్న రిజిస్టర్లను ఆమె తనిఖీ చేశారు. అవుట్ పేషంట్, ఆరోగ్య కేంద్రంలో అడ్మిట్ అయిన పేషంట్లతో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా పేషెంట్లను ఒక్కొక్కరిని మందలిస్తూ మందులు మంచిగా ఇస్తున్నారా, డాక్టర్లు సరిగా చూస్తున్నారా అనిబెడ్లపై ఉన్న పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. స్టాఫ్ అందరూ సమయానికి వచ్చి పని చేస్తున్నారా గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సక్రమంగా నడుస్తున్నాయా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇక్కడ స్టాఫ్ నర్స్ పోస్ట్ కాళీ ఉన్నందున భర్తీ చేయాలని డాక్టర్ శ్రీదేవి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా ఆశ వర్కర్లు విధులను ఎలా నిర్వర్తిస్తున్నారని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో నార్మల్ డెలివరీలు చేయడానికి కావలసిన సదుపాయాలన్నింటినీ సమకూరుస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీదేవి నిరుపేద ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు.సిబ్బంది ప్రతిరోజు సమయానికి హాజరై తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా క్రమశిక్షణ కలిగి పనిచేయాలని సిబ్బందికి సూచించారు. మనం చేసే సేవనే ప్రజలు ఎల్లవేళలా గుర్తుంచుకుంటారని ఆమె పేర్కొన్నారు.ఈ ఆస్పత్రికి అన్ని విధాలుగా కావలసిన సదుపాయాలను కల్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు సేవ చేయడమే మన కర్తవ్యం అని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఇక్బాల్, ఏఎన్ ఎంలు, ఆశా వర్కర్లు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామికి అత్యంత పవిత్రమైన ఆలయం

## షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్.



నందిగామ సూర్య టుడే మార్చ్ 26 స్వామియే శరణమయ్యప్ప నామస్మంణతో నూతనంగా పున ప్రారంభించిన మహిమాన్విత్వం గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ప్రారంభోత్సవానికి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కేరళ శబరిమల ప్రధాన తాంత్రి కంఠారు రాజీవారు ఆశీస్సులు పొందిన అంజన్న భక్తిశ్రద్ధలతో స్వామిని దర్శించుకున్నారు. బుధవారం అంగరంగ వైభవంగా నందిగామ శివారులో నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే అంజన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, యాదవా చారి, ఈటా గణేష్, జిల్లెల్ల వెంకట్ రెడ్డి, శ్రవణ్ పట్వారి, బాతుక లక్ష్మయ్య తదితరులు మాజీ ఎమ్మెల్యే అంజన్న వెంట ఉన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.అయ్యప్ప భక్త సమాజం ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ ఆలయాన్ని అంగరంగ వైభవంగా తీర్చిదిద్ది బుధవారం ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని అంజన్న పేర్కొన్నారు. అయ్యప్ప భక్తులకు ఇది ఒక వరమని ఆయన తెలిపారు.

# బిజెపి జిల్లా రథసారథి రాజ్ భూపాల్ గౌడ్ కి శుభాకాంక్షలు వెల్లువ

## శాలువతో సత్కరించిన తాండ్ర రవీందర్



యాచారం సూర్య న్యూస్ (మార్చి 26):. బిజెపి రంగారెడ్డి జిల్లా రథసారథి నూతన అధ్యక్షులు ఎన్నికైన సందర్భంగా పంతంగి రాజ్ భూపాల్ గౌడు కు యాచారం బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీంద్ర ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి పుల బుక్కెనతో, శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో యాచారం మండలం బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ ఆదేశాల మేరకు పని చేస్తారని తెలిపారు. ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో ప్రతి ఒక్కరు పనిచేయాలని ఆయన సూచించారు. మోడీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా భువనగిరి పార్లమెంటు ఇంచార్జి నాగని యాదయ్య, బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు గురిగే బీరప్ప, అధికార ప్రతినిధి మెకం ఐలేష్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నీలం రమేష్, మాజీ ఉపసర్పంచ్ మాదం జంగయ్య, కిసాన్ మూర్చ నాయకులు కుంచారపు సందీప్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నడికుడి కృష్ణ, కుంటి రాజు యాదవ్, అధికార ప్రతినిధి సాట్ మల్లేష్ యాదవ్, బీజేవైఎం యువమోర్చా నాయకులు మాధవ్ చారి, శివారెడ్డి, జాపాల శ్రీనివాస్, తొండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజే(ఐజేయు) నియోజకవర్గ అధ్యక్షుడిగా రాపోలు ప్రభాకర్



చందూరు మార్చి 26 (సూర్య టుడే):మునుగోడు నియోజకవర్గ తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) నూతన అధ్యక్ష కార్యద ర్శులుగా రాపోలు ప్రభాకర్, ముడుపు శ్యామ్ రెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం చండూర్ లోని రాజశ్రీ బంకేట్ హాల్లో అధ్యక్షులు కేసాని శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ సమావేశంలో నూతన కమిటినీ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న సమక్షంలో ఎన్నిక చేశారు. నూతన కమిటీ...గౌరవ అధ్యక్షుడిగా మహేశ్వరం సతీష్, అధ్యక్షుడిగా చండూరు పట్టణానికి చెందిన రాపోలు ప్రభాకర్, ఉపాధ్య క్షులు గా సంగెపు మల్లేష్(చండూరు), ముద్దం శ్రీనివాస్(మర్రిగూడెం), జాజుల స్వామి(మునుగోడు), నక్క శ్రీనివాస్( నాంపల్లి), ప్రధాన కార్యదర్శిగా ముడుపు శ్యామ్ రెడ్డి, సహాయ కార్యదర్శులు గా కర్నాటి వెంకటేశం, దొమ్మటి కృష్ణ, పల్లె యాదయ్య, ఈడెం గణేష్, కోశాధికారిగా సంగెపు మల్లికార్జున్ తదితరులను ఎంపిక చేశారు. ఈ సమావేశంలో ఆకుల రఘుమయ్య, ఎరుకల వంశీకృష్ణ, ముత్యాలు, వెంకన్న, ప్రభాకర్, మహేష్, నల్ల స్వామి, గంట శ్రీనివాసులు, మాధ గోని ఆంజనేయులు, ఇంద్రసేనారెడ్డి, గాలింక వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# స్వామియే శరణమయ్యప్ప..!

## షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



నందిగాం సూర్య టుడే మార్చ్ 26 నందిగామలో అయ్యప్ప భక్త సమాజం నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి నూతన దేవాలయం, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరైన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ దర్శించుకున్నారు. ఈ ప్రాంతంలో అత్యంత ఆధ్యాత్మిక కేంద్రంగా కొత్త సమాజం నిర్మించి ప్రారంభించడం శుభసూచకమని ఆలయ ప్రారంభోత్సవానికి సాక్షాత్తు కేరళ శబరిమల ప్రధాన పూజారి బ్రహ్మశ్రీ కంఠారు రాజు వారి తంత్రి రావడం గొప్ప విశేషమని కొనియాడారు. భక్త సమాజం ఎంతో అపురూపంగా నిర్మించుకున్న అయ్యప్ప స్వామి దేవాలయం భక్తులకు ఎంతో సంతోషమని నిర్వాహకులను అభినందించారు.

# మంత్రివర్గంలో నిక్కాసైన మాదిగలు ఉండాలి

## మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు కురుపాటి సుదర్శన్



చండూర్ మార్చి 26 (సూర్య టుడే): తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రతిపాదికన మాదిగ జనాభానే ఎక్కువ అందుకు అనుకూ లంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నికాసైన మాదిగలకు మంత్రివర్గంలో ప్రతినిత్యం వహించేలా అవకాశం కల్పించాలని తెలంగాణ మాదిగ జేఏసీ నల్గొండ జిల్లా అధ్యక్షులు కురుపాటి సుదర్శన్ అన్నారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ..... ఎస్సీ అనే సాకుతో నిక్కాసైన మాదిగలకు మంత్రివర్గంలో చోటు కల్పించకుండా ఉప కులాలకు ప్రాదాన్యత ఇస్తే సహించేది లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన నాటి నుండి మాదిగలకు సరైన న్యాయం జరగటం లేదని అన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగింది. కావున మాదిగలకు సరైన న్యాయం జరగాల్సిందేనని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసలైన మాదిగలకు మంత్రి మండలిలో స్థానం కల్పించి మాదిగల నమ్మకాన్ని ప్రభుత్వంపై ఉంచుకోవాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ జరిగిన శుభసందర్భంగా మాదిగ చేసి వ్యవస్థాపకులు మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో నియోజకవర్గాల వారిగా సంబరాలు జరుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాతంగి అమర్, ఇరిగి గురునాధం, తలారి పరమేష్, ఎలవర్తి జగన్, చంద్ర స్వామి, లక్ష్మణ్, పరమేష్, చిరంజీవి, రవి, తదితరులు పాల్గొన్నారు.

# పోషణ్ మేళా కార్యక్రమం



చండూరు మార్చి 26 (సూర్య టుడే): బుధవారం రోజు చండూరు మండలం చండూరు కస్తూరిబా పాఠశాల నందు ఆశీర్వాద స్మార్ట్ ఇండియా ప్రోగ్రాం లో భాగంగా పోషణ్ మేళ కార్యక్రమాన్ని వివిధ ఆరోగ్య స్టాల్స్ ను ఉంచి సామాజిక వయోజన మహిళలకు మరియు కౌమార బాలబాలికలకు అయోడిన్ యొక్క ఉపయోగాలను బలవద్ధకరమైన ఆహారపు అలవాట్లను గురించి వివిధ ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుల మేడం, ఇతర ఉపాధ్యాయుల బృందం, అలాగే ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ సిబ్బంది అనురాధ, మనోహర్, వెంకన్న, సురేష్, అంగనవాడి టీచర్స్, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన - ఎమ్మార్వో



చండూరు మార్చి 26 (సూర్య టుడే): చండూర్ ఎమ్మార్వో ఆఫీస్ నందు చండూరు మండల మరియు పట్టణ చెందిన 52 మంది కల్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన తహసీల్దార్ దశరథ నాయక్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చండూర్ పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్,మండల అధ్యక్షులు కొరిమి ఓంకారం, మార్కెట్ వైస్ ఛైర్మెన్ పోల వెంకట్ రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, కోడి శ్రీనివాసులు, మాజీ సర్పంచులు నల్లగంటి మల్లేశం, అబ్బనబోయిన లింగయ్య, బొమ్మరబోయిన సైదులు, భూతరాజు ఆంజనేయులు, పడసనబో యిన యాదయ్య, కారింగు రామ్మూర్తి, సీపీఐ మండల కార్యదర్శి నల్పరాజు సతీష్, భూతరాజు దశరథ, కడారి లక్ష్మణ్, ఇరిగి రాజు, మైపాల్ రెడ్డి , జూలు రు వెంకటేశం, ఇరిగి వెంకటేశం, కన్నెబోయిన నాగరాజు, సంగేపు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
గురువారం 27 మార్చి 2025

# జర్నలిస్టుల సంక్షేమమే?

# జెండా ఎజెండా

**టియుడబ్ల్యూజే (ఐ జె యు ) రాష్ట్ర అధ్యక్షులు కె. విరహత్ అలి**



చండూరు మార్చి 26 (సూర్య టుడే):జర్నలిస్టుల సంక్షేమమే జెండా ఎజెండా అని టి యు డబ్ల్యూ జే (ఐ జె యు ) రాష్ట్ర అధ్యక్షులు కే. విరహత్ అలీ అన్నారు. బుధవారం స్థానిక రాజశ్రీ బ్యాంక్ ట్ హాల్లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా పని చేసే జర్నలిస్టులు నిత్యం ఒత్తిడి, సవాళ్లను ఎదర్కోవాల్సి ఉంటుందన్నారు. వారికి ఆరోగ్య రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. విలేకరుల ఇళ్ల స్థలాల విషయమై నివేదికలు అందించినట్లు తెలిపారు. భారతదేశంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం 70 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏకైక సంఘం టియుడ బ్ల్యూజే – ఐజేయు అన్నారు. సంఘం ఆవిర్భవించిందే జర్నలిస్టుల సంక్షేమం కోసం అని, నాటి నుండి నేటి వరకు జర్నలిస్టులకు ఎన్నో సంక్షేమ ఫలాలు అందించడం కోసం రాజీలేని పోరాటాలు చేసిన మొనగాని సంఘముగా నేడు ఈ సంఘం ఉన్నదన్నారు. నేడు జర్నలిస్టులకు అందుతున్న అక్రిడేషన్, ఆరోగ్య భీమా, ఇండ్ల స్థలాలు మొదలైన సంక్షేమ ఫలాలు కేవలం టియుడబ్ల్యూజే – ఐజేయు పోరాటాల ఫలితమేనని ఆయన తెలిపారు. ఇంకా పూర్తిగా జర్నలిస్టులకు , వారి కుటుంబాల కు యాజమాన్యాల నుండి రక్షణ లేకున్నా తమ సంఘం పోరాటాల ద్వారా జర్నలిస్టులను అన్ని విధాలుగా ఆదుకునే విధంగా రాష్ట్రవ్యాప్తంగా పోరాటాల కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలియజేశారు. తమ సంఘం ఇచ్చే పిలుపులో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, అన్ని రకాల కమిటీలు బాధ్యతాయుతంగా పనిచేయాలని అందుకు రాష్ట్ర సంఘం నుండి అన్నివేళలా అండదండలు ఉంటాయని ఆయన తెలిపారు. జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణా రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమల నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, దోటి శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి కేసాని శ్రీధర్ రెడ్డి, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యం. యాదగిరి, ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వి చంద్రశేఖర్ రెడ్డి, వి వెంకట్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు ఎరుకల వంశీ, రాపోలు ప్రభాకర్, సంగేపు మల్లికార్జున్, నల్ల స్వామి, ఆడెపు శంకర్, సంగేపు మల్లేష్, రవీంద్ర చారి, ఆకుల రఘుమయ్య, ముత్యాలు, ముడుపు శ్యామ్ రెడ్డి, మహేశ్వరం సతీష్, వెంకన్న, నక్క శ్రీనివాస్, ఇడం గణేష్, జక్కల నాగరాజు, దోటి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని జన్మలలోకి మానవ జన్మ ఉత్తమమైనది

**అయ్యప్ప భక్తుల ఐక్యతా శక్తికి ప్రతీక ఆలయ నిర్మాణం.**

**నందిగామ అయ్యప్ప స్వామి నూతన దేవాలయం ప్రారంభోత్సవం.**

**షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.**



నందిగామ, సూర్య టుడే న్యూస్ మార్చి 26అన్ని జన్మలలోకి మానవ జన్మ ఉత్తమమైనదనీ, అదేవిధంగా సృష్టిలో అయ్యప్ప స్వామి భక్తుల భక్తి కూడా ఎంతో శక్తివంతమైనదని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ శివారులో అయ్యప్ప భక్త సమాజం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయం ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. కేరళ శబరిమల ఆలయ ప్రధాన తాంత్రి బ్రహ్మశ్రీ కంఠారు రాజు వారి చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం జరగడం ఎంతో శుభ సూచకమని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఈ ప్రాంతంలో అయ్యప్ప స్వామి దేవాలయాన్ని కనివిని ఎరుగని రీతిలో నిర్మించడం ఆధ్యాత్మిక వైభవానికి చిహ్నం అని అన్నారు. అయ్యప్ప భక్తులు ఎన్నో కఠిన నియమాలు ఉపవాసాలతో స్వామిని స్మరించి లోక కళ్యాణం కోసం పడే తపన దీక్షలు ఎంతో గొప్ప వని అన్నారు. మానవ జన్మ అత్యుత్తమమైనదని ఈ సృష్టిలోని 84 లక్షల జీవరాశులలో ఏ జీవరాశికి లేనిది మానవునికి మాత్రమే ఉన్నది జ్ఞానం మాత్రమేనని ఆయన అన్నారు. అన్ని జీవరాశులలో ఆత్మ ఒక్కటే ఐనప్పటికి మానవ శరీరానికి మాత్రమే ఆలోచన జ్ఞానం ఉందన్నారు. ఆలోచన వేరు ఆలోచన జ్ఞానం వేరని సృష్టిలో ప్రతి జీవి ఆలోచిస్తుంది కాని వాటి ఆలోచనలకు పరిమితి ఉందని మనో జన్మకు పరిమితి లేదని ఆ ఆలోచన ఆధ్యాత్మికం వైపు నడిపిస్తే సమాజం సుఖశాంతులతో వర్ధిల్లుతుందని అన్నారు. ఈ ప్రపంచంలో అయ్యప్ప స్వామి భక్తుల ఐక్యత శక్తికి ఏది సాటి రాదని అన్నారు. అయ్యప్ప భక్తులు ఐక్యతతో ఇంత పెద్ద దేవాలయాన్ని ఈ ప్రాంతంలో నిర్మించడం అభినందనీయమని భక్తులను అభినందించారు. ఆలయ నిర్మాణానికి భక్తులు విరాళాల రూపంలో ఒక రూపాయి నుండి ఒక కోటి దాకా ఇచ్చినవారు ఉన్నారని అందరికీ పేరుపేరునా తన తరఫున నియోజకవర్గం ప్రజల తరఫున ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను అయ్యప్ప భక్తులు ఘనంగా సన్మానించారు. స్వామి ఆశీర్వచనాలు అదేవిధంగా తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మండల కేంద్రం పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, పెంజర్ల శేఖర్ రెడ్డి, ఉమ్మడి మండలాల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ యాదవ్, హరినాథ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కుమార్ గౌడ్, కొమ్ము కృష్ణ, నర్సప్ప గూడ కృష్ణ, చంద్రకాంత్, తులసి రామ్, షాద్ నగర్ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# సకాలంలో రుణాలు చెల్లించండి

# సహకార సంఘం అభివృద్ధికి తోడ్పడండి

**పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి**

**40 శాతం ఇప్పటికి వసూలు..**
**మార్చి 31 దాటితే ఫైన్**

**డ్రోన్ సౌకర్యం ఏర్పాటు**
**రైతులకు, వ్యవసాయ అధికారి మధ్య వాగ్వాదం**

**రుణమాఫీ ప్రభుత్వం చెల్లించాల్సిందే**

**బ్యాంకులో లోను ఇవ్వలేదని రైతులు ఆందోళన**

**4228 మంది రైతులకు రైతు రుణమాఫీ**

**మండల వ్యవసాయ అధికారి రఘునాథ్**

**రుణమాఫీ కానీ రైతులకు భరోసా**





యాచారం సూర్య న్యూస్ (మార్చి 26):. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం యాచారం పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి అధ్యక్షతనతో యాచారం రైతు వేదికలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం అనంతరం వారు మాట్లాడుతూ... 2024 25 ఆడిట్ కాబడిన జమ ఖర్చులను, లాభనష్టములు ఆస్తి అప్పుల పట్టికను ఆమోదించారు. సకాలంలో రైతులు రుణాలు చెల్లించాలని నిర్ణయం తీసుకున్నారు. చెల్లించని ఎడల లీగల్ నోటీసులు జారీ చేయాలని చర్చించారు. మండల పరిధిలో ఆర్టీసీ బస్టాండ్ ప్రక్కను సొసైటీ సంఘం 300 గజముల స్థలము ఉన్నది. దాని కమర్షియల్ షెటర్స్ నిర్మించుకోవడానికి హెచ్ డి సి సి బి బ్యాంకు ద్వా రా రుణం కోసం దరఖాస్తు చేసుకోవాలని చర్చిం చారు. సంఘం నుండి రైతులకు డ్రోన్ సౌకర్యం ఏర్పాటు చేశారు. రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలోని రైతులం దరికీ సొసైటీ ద్వారా రంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి కోసం కృషి చేస్తున్న బ్యాంకు యాచారం సొసైటీ బ్యాంక్ అని అన్నారు. మండల వ్యవసాయ అధికారి రవినాథ్ కు, రైతులకు మధ్య సర్వసభ్య సమావేశంలో వాగ్వాదం చోటుచేసుకుంది. రైతు రుణమాఫీ చేయలేదని, రైతుబంధు రావడంలేదని వేదిక ముందు ఆందోళనకు దిగారు. మండలంలో 4228 మంది రైతులకు 38 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఇంకొ కొంతమందికి ఆధార్ కార్డు సమస్య, రెండు లక్షల పైన ఉన్న రైతులకు రుణమాఫీ కాలేదని చెప్పారు. 12600 మందికి, 12 కోట్లు రైతులకు రుణమాఫీ వర్తింపజేసిందని తెలిపారు. మొత్తం రైతులు 16250 మంది రైతులనట్లు తెలిపారు. మిగతావి 18 కోట్లు ప్రభుత్వం నుండి రావాల్సిందేనని రైతులతో సమావేశంలో మాట్లాడా రు. పంట నమోదు చేసుకున్న వారికి రైతు భరోసా, పంట నమోదు చేసుకొని వారికి రైతు భరోసా రాదని అన్నారు. భూమి దున్నిన దున్నకపో యిన పది ఎకరాలకు రైతుబంధు రావాలని డిమాండ్ చేశారు. తాడిపర్తి ఎల్లయ్య రైతు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని రైతులను అన్యాయం చేసిందని ఆయన వాపోయారు. బ్యాంకు చుట్టూ తిరిగిన లోన్లు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బర్లు, గొర్లు, కోళ్ల పరిశ్రమ కాకుండా రైతులకు నిబంధన లేకుండా బోర్లు వేసుకోవడానికి రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు, బ్యాంకు ఆదేశాల మేరకే రైతులకు రుణాలు ఇస్తామని బ్యాంక్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవినాథ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మస్కు నరసింహ, గులాం అక్బర్, మల్లారెడ్డి, లక్ష్మయ్య, స్వరూప, శశికళ , సీఈవో నాగరాజు, క్యాషియర్ మహేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ ఫలితాల్లో మెరిసిన

# యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు

**నవోదయ విద్యాలయ ఫలితాల్లో 14 మందికి సీట్లు**

**ప్రపంచంలో శక్తివంతమైనది కేవలం విద్య ఒక్కటే**

**చిన్నపిల్లలు ఇష్టంగా చదవడం అలవాటు చేసుకోవాలి**

**గ్రామీణ విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే తమ లక్ష్యం**

**ఇబ్రహీంపట్నం యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఎ బాలరాజ్**

**యూనివర్సల్ కోచింగ్ సెంటర్ కు వెల్లువెత్తుతున్న అభినందనలు**



యాచారం సూర్య న్యూస్, (మార్చి 26 ) : కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నవోదయ విద్యాలయ ఫలితాల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. నవోదయ విద్యాలయ విడుదల చేసిన ఫలితాల్లో యూనివర్సల్ కోచింగ్ సెంటర్ లో కోచింగ్ పొందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చాటుకున్నారని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఎ బాలరాజ్ తెలిపారు. మొత్తం యూనివర్సల్ కోచింగ్ సెంటర్ నుంచి 14 మంది విద్యార్థులు నవోదయ విద్యాలయాల ఉచిత విద్యకు ఎంపికయ్యారని తెలిపారు. యూనివర్సల్ కోచింగ్ సెంటర్ లో కోచింగ్ పొందిన ఎం.అక్షర, మైతిలి, శ్రీలక్ష్మిప్రియ, లాస్య, తేజశ్రీ, యష్విత, సాయిప్రణవి, కె.అక్షర, రోహన్ కుమార్, శ్రీకర్, సాయిచరణ్, అశ్విన్, అనిరుద్, కుషాల్ కుమార్ లు ఉత్తమ ప్రతిభ కనబరిచి సీట్లు సాధించారు. నవోదయ విద్యాలయ ఫలితాల విడుదల అనంతరం బుధవారం ఇబ్రహీంపట్నం యూనివర్సల్ కోచింగ్ సెంటర్ లో సీట్లు సాధించిన విద్యార్థులను డైరెక్టర్ ఎ బాలరాజ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. వీరంతా కార్పొరేట్ కోచింగ్ సెంటర్ విద్యార్థులతో పోటీపడి మరీ సీట్లు సాధించారని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజ్ పేర్కొన్నారు. అధ్యాపకులు అందించిన బోధనే తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులకు మెరుగైన ఫలితాలను తెచ్చిపెట్టిందని చెప్పారు. తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రతిభ కనబడటం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులతో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే లక్ష్యంగా తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ పనిచేస్తుందని చెప్పారు. విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన చేస్తూ అన్ని విధాలుగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తును అందించాలనే ఉద్దేశంతో విద్యాబోధన చేస్తున్నట్లు వివరించారు. కార్పొరేట్ కోచింగ్ సెంటర్లకు ధీటుగా నాణ్యమైన విద్యను తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ నుంచి అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల బంగారు భవిష్యత్తును చక్కదిద్దాలనే లక్ష్యంతో తక్కువ ఫీజులతో విద్యను అందిస్తున్నామని చెప్పారు. ఇబ్రహీంపట్నంలో గత 6 సంవత్సరాల నుండి తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ అద్భుత రీతిలో విద్యార్థులను విజయకేతనం వైపు నడిపిస్తున్నామని తెలిపారు. మారుమూల ప్రాంతాల విద్యార్థులకు ఒక చక్కటి భవిష్యత్తును అందించాలనే లక్ష్యంతో తక్కువ ఫీజుతో నవోదయ కోచింగ్ ను ఇస్తున్నట్లు వివరించారు. ప్రతి సంవత్సరం అత్యధిక సీట్లతో తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ ముందంజలో దూసుకెళ్తుందన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమని ఇష్టంగా చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. చిన్నపిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే విధంగా విద్యాభోధన కొనసాగుతుందని ఆయన వివరించారు.

విద్యార్థులు మరింతగా కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం నవోదయ విద్యాలయ ఫలితాల్లో సీట్లు సాధించిన 14 మంది విద్యార్థులను ఆయన అభినందించారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా పేద విద్యార్థులను అన్ని విధాలా తీర్చిధిద్దుతున్నట్లు డైరెక్టర్ ఎ.బాలరాజ్ తెలిపారు. సీట్లు సాధించిన చిన్నపిల్లల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజ్, ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఈ సంవత్సరం నవోదయ, సైనిక్ తరగతులు జూన్ మొదటి వారం నుండి ప్రారంభవుతాయని తెలిపారు. వివరాలకు 6302224279, 8885481117 సంప్రదించాలని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధనంజయ్, విష్ణు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229
గురువారం 27 మార్చి 2025

# ఉపాధి హామీలో మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకోవాలి

ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 26 ఉపాధి హామీ నిధులతో మంజూరై నిర్మించిన తల్లి కోళ్ల పెంపకం షెడ్ ను ఎలిమినేడు గ్రామంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి డి ఆర్ డి ఓ ఎల్. శ్రీలత ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా డిఆర్డిఓ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామ మండలానికి ఒకటి చొప్పున మహిళా సంఘాల ద్వారా లబ్ది పొంది మదర్ బర్డ్స్ పౌల్ట్రీ ఫామ్ నిర్వహించుకుంటున్న మహిళా సభ్యులకు ఉపాధి హామీ నిధులతో రెండు లక్షల 99 వేల రూపాయలు విలువ కలిగిన కోళ్ల షెడ్డు ను మంజూరు చేసినట్టు అందులో భాగంగా బుధవారం ఎలిమినేడ్ గ్రామంలో మహిళా సంఘ సభ్యురాలు బుట్టి రాధికకు మంజూరైన పౌల్ట్రీ షెడ్ ను ప్రారంభించినట్టు తెలిపారు. ఈ షెడ్డులోనే చిన్న కోళ్ల పిల్లను తయారుచేసి జిల్లాలోని నాటు కోళ్లు పెంపకం దారులు అందరికీ కోడి పిల్లలను అందజేయనున్నట్లు, జిల్లాలోని మహిళా సభ్యులం దరికీ పెరటి కోళ్ల పెంపకం లో భాగంగా ప్రతి ఒక్కరికి కోడి పిల్లలు అందజేయనున్నట్టు తెలియజేసారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో పౌల్ట్రీ షెడ్లు త్వరితగతిన పూర్తి చేసి ఈనెల ఆఖరి వరకు పేమెంట్ చేసుకుంటే వారికి వెంటనే నిధులు మంజూరు చేయడానికి అవకాశం ఉందన్నారు. అదేవిధంగా మహిళా సంఘాల ద్వారా పాడి పరిశ్రమ నిమిత్తం లోన్లు తీసుకున్న వారికి పశువుల షెడ్డు నిర్మాణానికి ఉపాధి హామీ పథకం ద్వారా ఒక్కొక్కరికి 83 వేల రూపాయలు మంజూరు చేయనున్నట్టు ప్రతి మండలంలో పదిమంది లబ్ధిదారులకు అవకాశం ఉందని ఇప్పటికే నిర్మాణ పనులు చేపట్టిన వాళ్ళందరూ కూడా ఈ నెలాఖరు వరకు పూర్తి చేసుకోవాలని తెలియజేసారు. అదేవిధంగా పండ్ల తోటలో పెంచుకునే రైతులకు పూర్తి సహకారం అందిస్తామని మామిడి, జామ, నిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, మునగ, వంటి తోటలు పెంచుకోవడానికి అవకాశం ఉందని ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులందరూ అర్హులని, గుంతలు తీయటం మొక్కలు కొనుగోలుకు, ఎరువులు పురుగు మందులకు, రెండున్నర సంవత్సరాలు మెయింటెనెన్స్ కూడా రైతులకు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఇట్టి అవకాశాన్ని వినియోగించుకో వాలని తెలియజేసారు.





జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో ఒక నర్సరీ నిర్వహిస్తున్నట్టు గ్రామంలోని వారికి కావలసిన మొక్కలు పెంచుతున్నట్లు, వన మహోత్సవంలో భాగంగా విరివిగా మొక్కలు నాటేందుకు నర్సరీలో మొక్కలు పెంపకం జరుగుతున్నట్టు అందులో భాగంగా బుధవారం ఎలిమినేడు గ్రామంలో నర్సిని పరిశీలించడం జరిగినది.

జిల్లాలో ఉపాధి హామీ పనులు అన్ని గ్రామ పంచాయతీలు జరుగుతున్నట్టు ముఖ్యంగా గ్రామము లోని చెరువులు, కుంట కట్టలను బలోపేతం చేయడానికి నీటి నిల్వ సామర్థ్యం పెంచడానికి ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలియజేసినారు. ఎలిమినేడు గ్రామంలో చాకలోని కుంట కట్ట వద్ద పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. రోజువారి వేతనం 300 రూపాయలు వచ్చే విధంగా కూలీలందరూ కూడా పనిచేసి మంజూరైన మొత్తం నిధులను వినియోగించుకోవాలని కూలీలకు తెలియజేసారు. ఈ కుంటకట్ట పనులలో రోజు 115 మంది కూలీలు పనిచేస్తున్నట్టు గత ఐదు వారాలుగా పనిచేస్తున్నారని తెలియజేసారు. రైతులు తమ పొలంలలో ఫారం పాండ్స్ నిర్మించుకొని కరిగిపోతున్న భూగర్భ జలాలను పెంచుకునే విధంగా ప్రయత్నం చేయాలని, ఈ ఫారం పాండ్స్ నిర్మాణంతో ఎండి పోయిన బోరు బావులు కూడా పునర్జీవం పొందుతాయని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం క్లస్టర్ ఏ పీ డి నరేందర్ రెడ్డి, ఎంపీడీవో వెంకటమ్మ, ఏ పీ ఓ బి తిరుపతా చారి, ఈసీ రవికుమార్, ఏపీఎం రవీందర్, సీసీ నరసింహ్మా, పంచాయతీ కార్యదర్శి రవీందర్, సాంకేతిక సహాయకురాలు సునంద, ఫీల్డ్ అసిస్టెంట్ తొట్ల దాసు తదితరులు పాల్గొన్నారు.

# రామోజీ యాజమాన్యం కబ్జా చేసిన పేదల ఇంటి స్థలాలు ఇవ్వాలని వెళితే అక్రమ అరెస్టులు

## లబ్ధిదారులను అక్రమ అరెస్టులు చేసి ఇబ్రహీంపట్నం, యాచారం పోలీస్ స్టేషన్లకు తరలింపు.



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 26 రామోజీ యాజమాన్యం కబ్జా చేసిన పేదల ఇంటి స్థలాలను ఇవ్వాలని బుధవారం ఛలో రామోజీ ఫిలిం సిటీ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొని ఇళ్ల స్థలాల సంబంధించిన భూమి పైకి వెల్లారు.ఈ సందర్భంగా పోలీసులు అక్రమ అరెస్టులు చేశారు. అరెస్టు చేసిన నాయకులను ఇబ్రహీంపట్నం, యాచారం పోలీస్ స్టేషన్ లకు తరలించారు. ఈ అక్రమ అరెస్టులను నిరసిస్తూ సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య గురువారం, శుక్రవారం జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. పోలీసుల తోపులాటలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పంది జగన్ అస్వస్థకు గురై ఇబ్రహీంపట్నం నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్, జగదీష్, కందుకూర్ జగన్, మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా నాయకులు జంగయ్య, కిషన్, నరసింహ్మా, నర్సిరెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యదర్శి ఎల్లేష, నాయకులు వెంకటేష్, తులసిగారి నరసింహ్మా, ఆనంద్, ప్రకాష్ కారత్,అరుణ,స్వప్న, యాదగిరి, చరణ్, శ్రీకాంత్, శివ తదితరులు ఉన్నారు

# యాదవ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో చోటివ్వాలి

## గొల్ల కురుమల ప్రాధాన్యతను గుర్తించండి

## యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి దామోదర్ యాదవ్

షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మార్చి 26): కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి కురుమ యాదవులు ఎంతో కీలకంగా పని చేశారని ఓ ప్రకటనలో దామోదర్ యాదవ్ తెలిపారు. వారు మాట్లాడుతూ...



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటివరకు కురుమ యాదవుల కులాలకు సంబంధించి ఒక్క మంత్రి కూడా లేకపోవడం చాలా దురదృష్టకరం,కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి కురుమ యాదవులు ఎంతో కీలకంగా పని చేశారు, వారిని గుర్తించి మంత్రివర్గంలో చోటు ఇవ్వాలని యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి దామోదర్ యాదవ్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం లో జనాభా ప్రాతిపదికన అత్యధికంగా ఉన్న గొల్ల కురుమలు మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎల్లప్పుడు వెన్నంటే ఉన్నాడని, అతనికి మా కురుమ యాదవ సంఘం తరపున మంత్రివర్గంలో చోటు కల్పించాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో అంజన్ కుమార్ యాదవ్, చెన్నకేశవులు యాదవ్, తిరుమలేశ్వర్ యాదవ్, సాయి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య

కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ మార్చ్26 ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు వైపల్యం చెందాయని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారీ ఐలయ్య డిమాండ్ చేశారు బుధవారం రోజున కొండమల్లేపల్లి తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ ధర్నాను, ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు గ్రామాల్లో అనేక సమస్యలతో ప్రజలు కొట్టుమిట్టా డుతున్నారని ప్రజలని పట్టించుకోని పరిస్థితుల్లో ప్రభుత్వాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వం ఇవ్వని రేషన్ కార్డులు వివిధ రకాల పెన్షన్లను పెంచుతూ అర్హులైన వారందరికీ ఆరు నెలల్లో కార్డులు పెన్షన్స్ తో పాటు రైతులందరికీ రుణ మాఫీ రెండు లక్షలు చేసి రైతు భరోసా ఎకరానికి పదిహేను వేల రూపాయలు ఇస్తానని చెప్పినా గత సంవత్సరం ఏ ఒక్క రైతుకు రైతు భరోసా ఇవ్వలేదని తెలిపారు గత ప్రభుత్వం పేదలకు డబల్ బెడ్ రూమ్ నిర్మించి ఇస్తామని చెప్పి కొన్ని చోట్ల కట్టిన ఇండ్లను 10 సంవత్సరాలు గడిచిన లబ్ధిదారులకు అందివ్వలేదు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే నిర్మాణమైన ఇండ్లను పంపిణీ చేస్తాం లేని వారందరికీ డబల్ బెడ్ రూమ్ ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పిన సంవత్సరం దాటినా నీటికి అతిగతి లేదని తెలియజేశారు. జాబు కార్డు ఉన్న వ్యవసాయ కార్మికులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఉపాధి హామీలు 25 రోజులు పని చేస్తే సంవత్సరానికి ప్రతి కుటుంబానికి 12,500 ఇస్తామని చెప్పిన గత రెండు సంవత్సరాలుగా జాబు కార్డు లేక చాలా మంది వ్యవసాయ కార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేటికి ఇవ్వలేదని వ్యవసాయ కార్మికులందరికీ ఉపాధితో సంబంధం లేకుండా ఆత్మీయ భరోసా అమలు చేయాలని డిమాండ్



చేశారు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన ఈ నెల 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరుగు ధర్నాలు పెద్ద ఎత్తున పేదలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ధర్నా అనంతరం తహసిల్దార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ మాజీ మండల కార్యదర్శి రామావత్ లక్ష్మణ్ నాయక్ శ్రీనివాస్ కృష్ణయ్య సత్యనారాయణ చారి యాదగిరి వెంకటేశం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు మంత్రివర్గ విస్తరణలో నాలుగు మంత్రి పదవులు కేటాయించాలి

కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ మార్చ్ 26 కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో జరపబోయే మంత్రివర్గ విస్తరణలో బీసీలకు నాలుగు మంత్రి పదవులు కేటాయించాలని కొండమల్లేపల్లి టిఆర్ఎస్ పార్టీ మండల యువజన ప్రధాన కార్యదర్శి కర్ణకంటి రజినీకాంత్ డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ చేపట్టిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ మీటింగ్లో భాగంగా బీసీలకు అన్ని రంగాలలో 42 శాతం సీట్లు కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది . ఆ ప్రకారం బీసీలకు ఆరు మంత్రి పదవులు ఇవ్వాలి.



కావున ప్రస్తుతం క్యాబినెట్లో ఇద్దరు మంత్రులు ఉన్నారు. కనుక త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో బీసీలకు వాటా ప్రకారం మిగిలిన నాలుగు మంత్రి పదవులు కేటాయించి కాంగ్రెస్ పార్టీ బీసీల పట్ల తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. ఒకవేళ ఈ విధంగా మంత్రి పదవులు కేటాయించనిచో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణనను ప్రజలు నమ్మే పరిస్థితి ఉండదని తెలిపారు. ఈ కుల గణన అనేది అనేది కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేయడానికి తీసుకువచ్చిన ఒక బూటకపు చర్యగానే ప్రజలు భావిస్తారని తెలిపారు. ఒకవేళ బీసీలకు మంత్రివర్గ విస్తరణలో నాలుగు మంత్రి పదవులు కేటాయించకపోతే భవిష్యత్తులో జరగబోయే స్థానిక సంస్థల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పటం ఖాయం అని తెలిపారు. అదేవిధంగా నల్లగొండ జిల్లా నుంచి ఎస్టీ కోటాలో దేవరకొండ ఎమ్మెల్యే గారికి మంత్రిగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ మార్చి 26కొండమల్లేపల్లి గ్రామపంచాయతీలో నల్గొండ రోడ్డు నందు నూతనంగా వేస్తున్న సీసీ రోడ్డు పనులనుకొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి బుధవారం ప్రారంభించారు.జరుగుతున్న రోడ్డు పనులను నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎం ఏ సిరాజ్ ఖాన్ పర్యవేక్షించారు. నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డును వేయాలని వారు అధికారులకు తెలియజేశారు. వేమన్ రెడ్డి మాట్లాడుతూగ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం సీసీ రోడ్డును మంజూరు చేసిందని తెలిపారు. దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ గారు గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని చెప్పారు. వారి సహకారంతో కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

# కొండమల్లేపల్లి మండలం కేద్రం లో పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్

కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ మార్చి 26పదో తరగతి పరీక్షల లో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లా, కొండమల్లెపల్లి కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలో పోలీస్ భద్రత, బుధవారం పరీక్షకు హాజరైన విద్యార్థులు, పరీక్ష కేంద్రం చుట్టుపక్కల 144 సెక్షన్, జిరాక్స్ కేంద్రాల మూసివేత, పరీక్ష కేంద్రంలో తాగునీరు, ఓ ఆర్ ఎస్ పాకెట్లు, ప్రథమ చికిత్స ఏర్పాట్లు, తదితర అన్ని వివరాలను పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటిండెంట్ ద్వారా జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సవ్యంగా నిర్వహించేలా చూడాలని ఆదేశించారు. దేవరకొండ ఎస్పీ మౌనిక ,ఆర్డిఓ రమణారెడ్డి తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు జారీ చేసిన వారు సహాయ సంచాలకులు, సమాచార శాఖ, నల్లగొండ



సూర్య తెలుగు దిన పత్రిక
గురువారం 27 మార్చి 2025

## సంపాదకీయం

# పర్యావరణ విధ్వంసం !

దేశంలో ఎండలు ముదరుతున్నాయి. పట్టణాల్లో ఎండల తీవ్రత తీవ్రంగా ఉంటోంది. గ్రామాల్లోనూ ఎండలు మంటపుట్టిస్తున్నాయి. కోతుల బెడద కారణంగా గ్రామాల్లో ఇంటిముందున్న చెట్లను నరికి వేస్తున్నారు. కోతుల బెడ నుంచి ఇప్పటికి రక్షణకు కార్యాచరణ కానరావడం లేదు. అడవులను వదిలి అవి గ్రామాల్లో తిష్టవేశాయి. ఇక ప్రజలు మొక్కల పెంపకాన్ని వదిలి చల్లదనం కోసం కూలర్లు, ఎసిలు వాడుతున్నారు. దీంతో విద్యుత్ వినియోగం పెరుగుతోంది. ఇదే సందర్భంలో కాలుష్యాన్ని కొని తెచ్చకుంటున్నాం. మొక్కలు నాటడం,పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న విషయాలను పక్కన పెట్టారు. ఇదంతా ప్రభుత్వాల పని అన్నట్లుగా ప్రజల భావన ఉంది. అందమైన ఇల్లు కట్టుకుంటున్న వారు సైతం నాలుగు మొక్కలు నాటాలన్న స్పృహ లేకుండా పోతున్నది. మొక్కలు నాటేందుకు కొందరు చేస్తున్న ప్రయత్నాలు ఫోటోలకు పోజులిచ్చే కార్యక్రమంగా మారింది. తమ ఇళ్లల్లోనే ఓ మొక్కను నాటి గ్రీన్ ఛాలెంజ్ అంటూ ఇంతకాలం ప్రచారం చేసుకున్నారు. నిజానికి గ్రీన్ ఛాలెంజ్ అంటే గ్రామాల రూపురేఖలు మారాలి. కానీ అలా జరగడం లేదు. హరితహారంలో 200 కోట్లమొక్కలు నాటామిన ఘనంగా చెప్పిఉకున్న బిఆర్ఎస్ పాలకులు వాటి ఆనవాళ్లు ఎక్కడో చూపితే బాగుండేది. అలా జరిగితే కనీస మార్పు వచ్చి ఉండేది. చంద్రబాబు ఉమ్మడి ఎపిలో ఇలాంటి ప్రచారాలే చేసినా ఎక్కడా మొక్కల జాడలేదు. ప్రస్తుత పరిస్తితులు చూస్తుంటే ఇదంతా మనకుగా మనం చేసుకున్న పర్యావరణ విధ్వంసానికి ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పు కోవాలి. అడవులను నరకడం, కాంక్రీట్ జంగల్‌ను పెంచడం, మొక్కల పెంపకాన్ని విస్మరించడం, భూగర్భ జలాలను తోడేయడం, ఇసుకను తవ్వితీయడం వంటి అనేకానేక చర్యలు పర్యావరణ విధ్వంసానికి కారణ మవుతున్నాయి. వాగులూవంకల జాడలేకుండా పోయింది. కొండలు, గుట్టలను తవ్వేస్తున్నాం. దీనికితోడు పర్యావరణ విధ్వంసానికి తోడ్పడే ప్లాస్టిక్ విపరీతంగా వినియోగిస్తున్నాం. ప్లాస్టిక్ ఎంతటి విధ్వంసం సృష్టిస్తుందో ఎండలను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఏటా విధ్వంసం జరుగుతున్నా దానిని అడ్డుకునే కఠిన చర్యలను అవలంబించడం లేదు. ఎవరికి వారు మాకేంటిలే అన్న ధోరణిలో ఉన్నారు. ఇవే మనలను అనేకానేక రోగాలకు కారణం చేస్తున్నాయి. అంటువ్యాధుల నివారణకు పరిశుభ్రత ముఖ్యమని హెచ్చరి స్తున్నా ప్రజలు చలించడం లేదు. దశాబ్దాలుగా దేశంలో పర్యావరణ హితమైన చర్యలకు పాలకులు కట్టుబడకపోవడం వల్ల పచ్చదనం మాయమయ్యింది. పచ్చదనం అన్నది లేకుండా పల్లెల్లో ఉన్న చెట్లను ఎక్కడిక్కడ నరికి వేశారు. గతంలో ఇంటిముందు ఉండే చెట్లను కూడా డబ్బుకోసం అమ్ముకుంటున్నారు. ఇప్పుడు చాలా గ్రామాల్లో కోతుల బెడద కారణంగా చెట్లను తెగనరికి వేస్తున్నారు. అందుకే తెలుగు రాష్ట్రాలు ఎండవేడిమికి అతలాకుతలం అవుతున్నాయి. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరిగి పోతున్నాయి. మండే ఎండలకు తోడు పలు రాష్ట్రాల్లోను తాగునీటికి కటకట ప్రారంభం అయింది. మూడునుంచి నాలుగు డిగ్రీలు సాధారణ ఉష్ణోగ్రతలకు అదనంగా నమోదవు తుండటంతో ప్రజలు బేజారెత్తుతున్నారు. ఉదయం నుండే మొదలవుతున్న ఎండవేడిమి సాయంత్రం అయినా ఎక్కడా తగ్గకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఈ క్రమంలో మన వాతావరణంలో మార్పులు రావడం లేదు. అకాల వర్షాలు..తట్టుకోలేని ఎండలు..తట్టుకోలేని చలిగాలులు మనలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. పాలకులకు ఇవేవీ పట్టడం లేదు. ఎందుకంటే ఉన్నన్నాళ్లూ పదవి అనుభవించి.. తదుపరి ఏమైతే మాకేంటన్న ధోరణిలో ఉన్నారు. కోట్లాదిమంది చేస్తున్న విధ్వంసం అంటే ప్లాస్టిక్ వాడిపడేం, చెత్తాచెదారం తీసివేయడం వేలల్లో ఉన్న పారిశుద్య సిబ్బందికి సాధ్యం కాదు. కనీసం ఇక్కడైనా ప్రజలను కట్టుబాట్లు పెట్టివుంటే బాగుండేది.

ప్రజలు పారిశుధ్య పనులు లాంటివి ఎందుకనో చేయడం లేదు. దీంతో కాలుష్యం మళ్లీ పెరుగుతోంది. ఎక్కడిక్కడ చెత్తకుప్పలు పేరుకు పోతున్నాయి. ప్లాస్టిక్ వాడకంతో కాలువల్లో అవన్నీ నిండి మురుగునీటి పారుదల అస్తవ్యస్తంగా తయారయ్యింది. దేశ వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. ప్రజలు కూడా చెత్తను బయటకు విసిరేసి చోద్యం చూస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ తమ బాధ్యత కాదన్న రీతిలో కాలం గడిపేస్తున్నారు. చెత్త పేరుకుపోయిందని ..అందుకు ప్రభుత్వానిదే బాధ్యతన్నట్లుగా దీరాలు తీస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధం లాంటి విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దగా పట్టింపు లేకుండా ఉన్నాయి. అందుకే ఏటా మొక్కలు నాటుతున్నా..భూగర్భ జలాలు ఇంకేలా చేస్తున్నా.. ఏయేటికాయేడు దేశంలో ఎండలు మండి పోతున్నాయి. పర్యావరణ విధ్వంసం పై దృష్టి పెట్టకపోవడంతో భానుడు చెలరేగిపోతున్నాడు. ఎండ వేడిమి, వడగాడ్పులతో ప్రజలు అల్లాడి పోతున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ యేడు చలికాలం వణికిస్తే..ఎండాకాలం ఉడికిస్తోంది. ఇలాంటి విపరీత వాతావరణ పరిస్థితులకు మనం చేస్తున్న విధ్వంసం కారణమని గుర్తించడం లేదు. పాలకులతో పాటు.. ప్రజలు కూడా ఇందుకు బాధ్యులే. కొన్ని రోజులుగా క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. గాలిలో తేమ శాతం తగ్గిపోతోంది. మేఘాలు తొలగిపోయి పూర్తిగా పొడి వాతావరణం ఏర్పడడంతో సూర్యుని కిరణాలు నిటారుగా తాకుతుం డటంతో రేడియేషన్ పెరిగి భూమి బాగా వేడెక్కి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మే వరకు ఇదే పరిస్థితి కొనసాగనుందని వాతావరణశాఖ నిపుణులు చెబుతున్నారు. దీనిని కనీసం కొంతయినా తగ్గించడానికి కొంతమేరకు అయినా పరిసరాల పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలి. ఇందుకోసం నిరంకుశంగా అయినా ప్రభుత్వాలు ప్రజలను హెచ్చరించాలి. ప్రచండ భానుడి ప్రతాపానికి దేశం అల్లాడుతోందని ఊరుకుంటే ఇకముందు కూడా ఇలాగే ఉంటుంది. ప్రధానంగా గతంలో ఎన్నడూ లేని విధంగా మంచినీటి సమస్య కూడా తీవ్రం అయ్యింది.

# సమాజానికి ఆదర్శనీయం ధర్మ భిక్షం జీవితం

## తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్



చందూరు మార్చి 26 (సూర్య టుడే): జీవితాన్ని అసమానతలు రూపుమాపేందుకు, పేదవర్గాల ఉద్ధరణ, సామాజిక న్యాయం కోసం అంకితం చేసిన మహనీయుడు సర్గీయ కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం. ఆయన పోరాటం, నిస్వార్థ సమాజ సేవ నేటి రాజకీయ నాయకులకు,యువతకు గొప్ప స్ఫూర్తి పాఠం.26 మార్చి 14 వ వర్ధంతి సందర్భంగా జనగాం గ్రామంలో ధర్మభికం విగ్రహానికి తుర్క కాశా కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్ పూలమల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం బడేసాబ్ మాట్లాడుతూ కామ్రేడ్ బొమ్మ గాణి ధర్మభిక్షం విద్యార్థి దశలోనే నిజాంను ఎదిరి ంచిన ఆయన కమ్యూనిస్టు యోధుడిగా, రాజకీయ నేతగా అందించిన సేవలు చిరస్మరణీయం అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించి నిజాం రాజ్యంలో రైతులు, కార్మికు లపై జరిగిన అన్యాయాలకు వ్యతిరేకంగా ఉద్యమిం చారు అని ఈ పోరాటంలో భాగంగా ఆయన ఐదున్నరేండ్లు జైలుశిక్ష అనుభవించారని కార్మికుల హక్కుల కోసం ధర్మభిక్షం అలుపెరగని పోరాటం చేశారనీ బడేసాబ్ అన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజె క్టు నిర్మాణ సమయంలో లక్ష మంది కార్మికులతో చారిత్రాత్మక సమ్మె నిర్వహిం చారు. వారికి కూలీ పెంపు,అందాల్సిన సౌలత్లు సాధించా రు. అలాగే గీత కార్మికుల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ గీత పనివార్ల సంఘాన్ని స్థాపించి గీత వృత్తిని శాస్త్రీయంగా డెవలప్ చేసి, తాటి, ఈత చెట్ల నీరా నుంచి చక్కెర, బెల్లం, చాక్లెట్లు, కూల్ డ్రింక్స్ వంటి ఉత్పత్తులను తయారు చేయాలని, వాటి ఉత్పత్తిని గ్రామీణ పరిశ్రమగా మార్చాలని కలలు కన్నారన్నారు.

తాటి, ఈత చెట్లు ఎక్కుతూ కింది పడిపోయి చనిపోయిన, దివ్యాంగులుగా మారిన గీత కార్మికు లకు ఎక్స్‌గ్రేషియా సాధించడంలో ఆయన ప్రధాన పాత్ర పోషించారనీ అలాగే తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్, హిందీ భాషల్లో అద్భుతమైన వక్తగా పేరుగాంచిన ధర్మభిక్షం, స్వాతంత్ర్య ఉద్యమం సమయంలో జర్నలిస్టుగా కూడా పనిచేశారనీ 'మీజాన్', 'రయ్యత్', 'గోల్కొండ' పత్రికలకు తన రచనలు అందించా రన్నా రు నల్గొండ జిల్లా ప్రజలు ఆయనను మూడు సార్లు ఎమ్మెల్యేగా, ఎంపీగా గెలిపించారన్నారు. ధర్మభిక్షం ఆశయాలు సమానత్వ సిద్ధాంతంపై ఆధారపడి ఉన్నాయి అని అధికార వికేంద్రీకరణ ఉండాలనేది ఆయన ప్రధాన ఆశయం అని సమాజంలో ఆర్థిక, సామాజిక అసమానతలు ఉండకూడదని, సోదరభా వం ఉండాలని భావించా రన్నారు. రాజకీయ అధికా రాన్ని ప్రజల సంక్షేమం కోసం ఉపయోగించాలని, అది కొంతమంది చేతుల్లో కేంద్రీకృతం కాకూడదని ఆయన గట్టిగా నమ్మారని ఈ ఆశయాలే ఆయన్ను ప్రజలకు తమవాడిగా మార్చాయి.

ఒక లీడర్గా, సమాజ సేవకుడిగా ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపిన ఆయన నేటి తరానికి ఒక గొప్ప మార్గదర్శి అని యువత, రాజకీయ నాయకులు, సమాజ సేవకులు కామ్రేడ్ ధర్మ భిక్షం ను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందు ఉండాలి అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్, నారాయణపురం మండలం యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాతి లక్ష్మణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రావిర్యాల ఏటీఎం చోరీ నేరస్తులు కటకటాల్లోకి

**-మూడు నిమిషాల్లో 30 లక్షల చోరీ.**

**- నిందితులు హర్యానా రాజస్థాన్ కు చెందిన వారిగా గుర్తింపు.**

**- ఐదుగురు అరెస్ట్**

**- నిందితులకు సంబంధించిన వివరాలను వెల్లడించిన రాచకొండ సిపి సుధీర్ బాబు.**








ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 26 రంగారెడ్డి జిల్లా మహేశ్వరం పరిధిలోని రావిర్యాలలో ఎస్బిఐ ఏటీఎంలో గత నెల 2వ తేదీన గుర్తు తెలియని దుండగులు గ్యాస్ కట్టర్ లతో ఏటీఎం ను కట్ చేసి మూడు నిమిషాలలో 29, 69,900 నగదు దోచుకెళ్లిన విషయం విధితమేనని రాచకొండ సి పి సుధీర్ బాబు అన్నారు. చోరీ కేసు చేదించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి టెక్నికల్ ఎవిడెన్స్ ఆధారంగా రాజస్థాన్, హర్యానాకు చెందిన నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించామన్నారు. నిందితులు ఏటీఎం చోరీ కోసం రాజస్థాన్కు చెందిన జాహుల్ ఖాన్ కారును వాడారని,కారు నెంబర్ ప్లేట్లు మార్చి ఆ కారును చోరీకి వినియోగించారని తెలిపారు. ఆకారుపై నిఘా పెట్టడంతో నిందితులు అదే కారులో మార్చి 24వ తేదీ మరోసారి ఏటీఎం చోరీకోసం నగరానికి వచ్చారు. హైదరాబాద్ వచ్చి కొంగరకలాన్ ఏరియాలో మరోసారి తిరిగారు. నిందితులపై నిఘా ఉంచడంతో కారు తోపాటు రాహుల్ ఖాన్, ముస్తకిమ్ ఖాన్, షకీల్ ఖాన్, వహీద్ ఖాన్, షారుక్ బషీర్ ఖాన్ లను గుర్తించి అదుపులోకి తీసుకున్నామని సిపి తెలిపారు. రాజస్థాన్ హర్యానా రాష్ట్రాలకు చెందిన వీరిలో అన్నదమ్ములు ఉన్నారని నిందితులు జెసిబి మెకానిక్, వెల్డింగ్ పనులు చేస్తారన్నారు. హైదరాబాద్ కు చెందిన చోరీకీలక సూత్రధారి రాహుల్ ఖాన్ గతంలో హైదరాబాద్ ఒరిస్సాలలో గ్యాస్ కట్టర్లతో ఏటీఎం చోరీకి పాల్పడ్డాడని తెలిపారు. చోరీ కేసుల్లో జైలుకు వెళ్లినా రాహుల్ ఖాన్ తీరు మారలేదని, ఈజీ మనీ కోసం ఏటీఎం చోరీలకు పాల్పడుతున్నారని విచారణలో తేలిందన్నారు. నిందితుల్లో ఒకరు సిసి టీవీ కెమెరాకు స్ప్రే చేస్తే మరొకరు అలారం కట్ చేశారని తెలిపారు. రాహుల్ ఖాన్, రఫీక్ ఖాన్ ఇద్దరు గ్యాస్ కట్టింగ్లో నేర్పరితనం ఉందని, డబ్బులు కాలిపోకుండా ఏటీఎం మిషన్ లో డబ్బులు చోరీ చేయడం గురించి యూట్యూబ్ లలో అవగాహన పొందారని వివరించారు. చోరీ తర్వాత వివిధ మార్గాల్లో వెళ్తూ పోలీసులను తప్పుదోవ పట్టించారని అన్నారు. కుషాయిగూడ, బీడీఎల్ భానూర్ లలో గతంలో ఏటీఎంలో చోరీ చేసి చాలాకాలం జైల్లో ఉండి బయటకు వచ్చి రావిర్యాలలో ఎటిఎం చోరీకి పాల్పడ్డారు. రావిర్యాల చోరీ అనంతరం వెళ్తూ వెళ్తూ మైలార్ దేవ్ పల్లి లో కూడా చోరీకి ప్రయత్నించారని తెలిపారు. నిందితుల నుండి నాలుగు లక్షల నగదు, స్విఫ్ట్ కారు, చోరీకి ఉపయోగించిన గ్యాస్ కట్టర్స్ స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ 9 లక్షల యాభై వేలు ఉంటుందని , రాచకొండ సిపి సుధీర్ బాబు మీడియా సమావేశంలో వెల్లడించారు.

# బతుకు నావను ఈదే ధైర్యం ఉండాలి ! ( ఆధ్యాత్మిక చింతన )

తిరుమల,మార్చి2 కష్టాలను ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉండాలి. జీవితం అంటే వడ్డించిన విస్తరి కాదు. ఎప్పుడు ఎలాంటి ఉపద్రవం వస్తుందో ఊహించడం కష్టం అందువల్ల కష్టాలను తట్టుకుని నిలబడే ఆత్మసథయిర్యం కలిగి ఉండాలి. కుంగిపోతే మనలను ఎవరూ కాపాడలేరు. పదమూడేళ్ల అరణ్యవాసం, ఒక సంవత్సరం అజ్ఞాత వాసం.. బతుకంతా అడవుల పాలు. అయినా సరే పాండవులు బతికారు. అరణ్యవాసంతం తరవాత శ్రీరాముడు చక్కగా రాజ్యం పాలించాడు. అడవుల్లో ఉన్నా, రాజ్యాధికారంలో ఉన్నా ఒకేలా ఉండాలని ఈ రెండు పురాణాలు మనలను గుర్తు చేస్తుంటాయి. ఎవరు ఈ బతుకును వద్దన్నారు? చాకచక్యంగా జీవిత నావను నెట్టుకుపోతే ప్రయాణ దూరం తగ్గిపోతుంది. లక్ష్యం చేరువవ్వు తుంది. అన్నీ ఉన్న వాళ్లు బతుకుతారు. ఏమీ లేనివాళ్లు సైతం బతుకుతారు. కళ్లులేనివారు, కాళ్లులేనివారు కూడా అద్భుతాలు చేస్తున్నారు. సర్వాంగాలతో చక్కటి శరీరం ఇచ్చిన సర్వేశ్వరుడికి మనం ఎంతో రుణపడి ఉండాలి. మరణం గురించి పదేపదే ఆలోచించనక్కర్లేదు. మరణం బతుకు రహస్యం ముడి విప్పుతుంది. బతుకు జీవనసారం అనుభవంలోకి తెస్తుంది. అపరిష్కృతంగా ఉన్న సమస్యను నల్ల బల్ల మీద నుంచి తుడిచి వేస్తే సమస్య పరిష్కారం కాదు. శోధించి, సాధించాలి. జీవించి చూపించి, సత్యాన్ని సాధించాలి.చెట్లు పైకి ఎదుగుతాయి. నిన్నటి వరకు పాకే పిల్లాడు ఈ రోజు నడుస్తాడు. సన్నటి పాయలుగా పారే నది, ప్రవహించి ప్రవహించి సముద్ర రూపం పొందుతుంది. గొప్పగా బతకడంలోనే బతుకు రహస్యం బోధ పడుతుంది. దివ్యంగా బతకడంలో జీవన పరమార్థం నెరవేరుతుంది. బతకడం ఎవరూ నేర్పనక్కర్లేదు. శరీరంలో, మనసులో, ఆత్మలో బతుకు విత్తనం ఎప్పుడో వేశాడు ఆ పైవాడు. దాని మీద ఆనందం అనే ఎరువు వేసి, సంతోషం అనే నీళ్లు జల్లుతూ ఉండాలి. అప్పుడు బతుకు వృక్షం పచ్చగా ఎదుగుతుంది. మనం వృక్షాలుగా మారితే చిలుకలు వాటంతట అవే వచ్చి వాలుతాయి. కోకిలలు చెట్లను వేదికలు చేసుకుని కచేరీలు చేస్తాయి. బతుకు ఒక పాట. హాయిగా పాడుకోవాలి. బతుకు ఒక ఉత్సవం. ఆనందానికి అర్థం చెప్పాలి

. విషాదంగా ఉండటం ఆధ్యాత్మికత అని ఎవరూ చెప్పలేదు. విషాదాన్ని జీవితం నుంచి తరిమికొట్టడమే దివ్యమైన జీవితం! అజ్ఞానమే బతుకును అవగాహనకు రానివ్వకుండా చేస్తుంది. మొత్తం బతుకంతా బతకడానికే వచ్చింది. ఏదో ఒక పడవ తీసుకుని, ఎవరికి వారే సరంగులై నది దాటి ఒడ్డు చేరుకోవాలి. మరో ప్రయాణం మొదలు పెట్టాలి. ఈ యాత్ర ఆగదు. ఇది బతుకు యాత్ర..

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
గురువారం 27 మార్చి 2025




# ఫోన్ పే, గూగుల్ పే చేస్తున్నారా?

.. మీ పని అవుట్..

ఫోన్ పే, గూగుల్ పే.. యాప్ ఏదైనా కావచ్చు.. యూపీఐ పేమెంట్స్ ఈ మధ్య కాలంలో అత్యంత సాధారణ విషయంగా మారిపోయాయి. రూపాయి దగ్గరి నుంచి వేల రూపాయల వరకు యూపీఐ ద్వారానే పేమెంట్స్ జరుగుతున్నాయి. %ఖు×ూఖఎవతం%: ఫోన్ పే, గూగుల్ పే చేస్తున్నారా?.. మీ పని అవుట్..యూపీఐ పేమెంట్స్ అందుబాటులోకి వచ్చిన క్యాష్ పేమెంట్స్ పూర్తిగా తగ్గిపోయాయి. చిన్న బడ్డీ కొట్టు దగ్గరినుంచి కోట్ల రూపాయల బిజినెస్ చేసే షాపులు కూడా యూపీఐని వాడుతున్నాయి. కొంతమంది రూపాయి పేమెంట్ చేయడానికి కూడా యూపీఐ వాడుతున్నారు. అయితే, యూపీఐ ద్వారా కొన్ని సార్లు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. ముఖ్యంగా ఏదైనా టెక్నికల్ సమస్య వస్తే అంతే సంగతులు. బుధవారం రాత్రి 7 గంటల నుంచి యూపీఐ పేమెంట్స్ విషయంలో సమస్య తలెత్తింది. బ్యాంక్ సర్వర్లు




పని చేయకపోవడంతో పేమెంట్స్ అవ్వలేదు. దీంతో కొన్ని లక్షల మంది ఇబ్బందులకు గురయ్యారు. దాదాపు గంటకు పైగా యూపీఐ పేమెంట్స్ విషయంలో సమస్య తలెత్తింది.

# భారీ నష్టాల్లో ముగిసిన భారత స్టాక్ మార్కెట్లు




: గత వారం వరుసగా ఆరు రోజుల పాటు భారీ ఎత్తున పెరిగిన భారత స్టాక్ మార్కెట్లు ఇవాళ భారీ నష్టాల బాటన పయనించాయి. నిన్న నిఫ్టీ 10 పాయింట్లు, సెన్సెక్స్ 32 పాయింట్ల లాభంతో గట్టెక్కగా, ఇవాళ బుల్ దెబ్బకు బేర్ మాన్నాయి. ఇవాళ నిఫ్టీ 181 పాయింట్లు కోల్పోగా, సెన్సెక్స్ 728 పాయింట్లు నష్ట పోయింది. నిన్న బ్యాంక్ నిఫ్టీ ఇండెక్స్ 97 పాయింట్లు కోల్పోగా, ఇవాళ ఉదయం నుంచీ నష్టాల్లో కొనసాగింది. చివరికి 398 పాయింట్ల నష్టంతో ముగించింది.నిన్న అమెరికా మార్కెట్లు స్వల్ప లాభాల్లో ముగిశాయి. డౌజోన్స్ 4 పాయింట్ల లాభంతో ఫ్లాట్‌గా ముగియగా, ఎస్అండ్‌పీ సూచీ 13 పాయింట్లు , నాస్‌డాక్ 0.46 శాతం లాభపడ్డాయి. ఇటు, ఆసియా–పసిఫిక్ మార్కెట్లు ఇవాళ లాభాల్లో ట్రేడయ్యాయి. జపాన్ నిక్కీ 0.71 శాతం, హాంకాంగ్ హాంగెసెంగ్ 0.60 శాతం లాభంతో ముగిశాయి.అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 72.73 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 85.72 వద్ద కొనసాగుతోంది. ఈక్విటీ బెంచ్‌మార్క్ సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ ఏడు సెషన్ల ర్యాలీ తర్వాత ఇవాళ తిరోగమనం బాట పట్టాయి.టారిఫ్ విధానాలపై స్పష్టత లేకపోవడంతో పెట్టుబడిదారులు లాభాల బుకింగ్‌ను ఆశ్రయించారు.

మార్కెట్లు ఉదయం ప్రారంభం కాగానే నిఫ్టీ 67.85 పాయింట్లు పెరిగి 23,736.50 కి చేరుకున్న తర్వాత కీలకమైన 23,600 మార్కు కంటే దిగువకు పడిపోయి 23,486 వద్ద స్థిరపడింది. ఇక, సెన్సెక్స్ విషయానికొస్తే, ఈ ఉదయం స్థిరంగా ప్రారంభమైన సెన్సెక్స్, ఇంట్రాడేలో 150.68 పాయింట్లు లాభపడి 78,167.87 గరిష్ట స్థాయిని తాకింది.

అయితే, ఎంపిక చేసిన హెవీ వెయిట్ స్టాక్‌లలో అమ్మకాల ఒత్తిడి ఇండెక్స్‌ను 77,288.50 కనిష్ట స్థాయికి చేర్చాయి. వెనుకబడిన వాటిలో, టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, సిప్లా, యాక్సిస్ బ్యాంక్, డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ వంటివి సూచీలపై ప్రభావం చూపాయి.

# యువతకు లగ్జరీ కార్లపై మక్కువ..

## వారానికి పది మేబ్యాక్ కార్ల విక్రయం



శాలరీల్లో తగ్గుదల, ఉద్యోగాల్లో కోతలు, కానరాని ఇంక్రిమెంట్లు.. ఓవైపు దేశంలో ఇలాంటి వార్తలు తరచూ వినిపిస్తుంటే మరోవైపు ఇందుకు భిన్నమైన ఆర్థిక ముఖచిత్రం ఆవిష్కృతమవుతోంది. దేశంలో విలాసవంతమైన లగ్జరీ కార్లకు డిమాండ్లు అంతకంతకూ పెరుగుతూ మార్కెట్ వర్గాలను కూడా సర్‌ప్రైజ్ చేస్తున్నాయి. ఇందుకు తాజాగా ఉదాహరణగా మేబ్యాక్ కార్ల అమ్మకాలు నిలుస్తున్నాయి. మెర్సిడీజ్ బెంజ్ సంస్థకు మేబ్యాక్ బ్రాండ్ కార్లు అంటేనే లగర్జీకి పర్యాయపదం. ఈ కార్లను ఒకప్పుడు రాజవంశీయులు మాత్రమే కొనుగోలు చేసేవారు. ప్రస్తుతం భారత్‌లో ఈ కారు ప్రారంభ ధర రూ.3 కోట్లు. అయినా కానీ కార్ లవర్స్ మాత్రం వెనక్కు తగ్గట్లేదు. గతేడాది సంస్థజజ వారానికి సగటు పది మేబ్యాక్ కార్ల చొప్పున అమ్మింది. తద్వారా అమ్మకాల్లో ఏకంగా 145 శాతం వృద్ధి నమోదు చేసినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. 2024లో మొత్తం 21,800 కార్లను విక్రయించగా భారత్‌లో 500 పైచిలుకు మేబ్యాక్ కార్లను జనాలు కొనుగోలు చేశారు. భవిష్యత్తులో కూడా ఈ డిమాండ్ కొనసాగుతుందని సంస్థ భావిస్తోంది.

# జట్టులో చోటు దక్కలేదని తెలిసి ఎంతో బాధపడ్డా

## స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్




2025 ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో చోటు దక్కకపోవడంపై స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్ తొలిసారి స్పందించాడు. జట్టులో చోటు దక్కలేదని తెలిసి ఎంతో బాధ పడినట్లు పేర్కొన్నాడు. అది జీర్ణించుకోవడం చాలా కష్టం అయ్యిందని తెలిపాడు. కెప్టెన్ రోహిత్ శర్మ, మేనేజ్?మెంట్ జట్టుకు ఏది మంచిదో అదే ఆలోచిస్తారని అన్నాడు. మంగళవారం గుజరాత్?– పంజాబ్ మ్యాచ్?కు ముందు సిరాజ్ ఈ కామెంట్స్? చేశాడు. 'ఇంటర్నేషనల్ ప్లేయర్లు అన్ని ఐసీసీ టోర్నమెంట్?ల్లో ఆడాలని అనుకుంటారు. నేను కూడా అలానే అనుకుంటా. ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక కాలేదని తెలిశాక చాలా బాధపడ్డా. అది జీర్ణించుకోలేకపోయాను. కానీ, రోహిత్ భాయ్ జట్టుకు ఏది ఉత్తమమో అదే చేస్తాడు. అతడికి చాలా అనుభవం ఉంది. దుబాయ్ పిచ్?లపై పేసర్ల ప్రభావం తక్కువగా ఉంటుందని అతడికి తెలుసు. అందుకే కెప్టెన్?గా స్పిన్నర్లకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాడు. ఏదైతే నేం ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచాం. అది సంతోషం' అని సిరాజ్ అన్నాడు.ఛాంపియన్స్ ట్రోఫీ– ఐపీఎల్ మధ్యలో బ్రేక్ తనకు ప్రాక్టీస్ చేసుకునేందుకు ఉపయోగపడిందని అన్నాడు. 'కొంతకాలంగా నేను బ్రేక్ లేకుండా క్రికెట్ ఆడుతున్నా. అయితే మ్యాచ్?ల్లో ఆడుతున్నప్పుడు మన తప్పులను తెలుసుకోలేము. అందుకే ఈ బ్రేక్?ను వాడుకున్నా. ఫిట్?నెస్?, ప్రాక్టీస్?పై దృష్టి పెట్టాను' అని పేర్కొన్నాడు.

# తొలి మ్యాచ్ లో నిరాశ పర్చిన మ్యాక్స్ వెల్




రూపాయలు పెట్టి కొన్న ఆస్ట్రేలియాకు చెందిన గ్లెన్ మ్యాక్స్ వెల్ తొలి మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్ తరపున నిరాశ జనక ప్రదర్శన చేశాడు. గోల్డెన్ డక్ తో అభిమానులను ఉసూరుమనిపించాడు. గత సీజన్ లో ఘోరంగా విఫలమై రెప్యుటేషన్ కొల్పోయిన మ్యాక్సీ.. ఈ సీజన్ లో శుభారంభం చేస్తాడనుకుంటే ఫ్లాప్ షో కొనసాగించాడు. సాయి రవికిశోర్ బౌలింగ్ లో తను ఆడిన తొలి బంతినే రివర్స్ స్వీప్ కు ప్రయత్నించి, వికెట్ల ముందు దొరికిపోయాడు. దీంతో గోల్డెన్ డకౌట్ అయ్యాడు. నిజానికి రివ్యూ చేస్తే తను బతికి పోయేవాడే, కానీ శ్రేయస్ సూచన్ తో నేరుగా పెవిలియన్ వైపు వెళ్లిపోయాడు. దీంతో ఐపీఎల్లో ఒక చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. టోర్నీలో అత్యధిక సార్లు డకౌట్ అయిన ప్లేయర్ గా నిలిచాడు. 130 ఇన్నింగ్స్ ఆడిన మ్యాడ్ మ్యాక్స్.. తాజాది కలిపి 19వ సారి డకౌట్ అయ్యాడు. దీంతో ఈ లిస్టులో అందరికంటే ముందు నిలిచాడు. భారత స్టార్ రోహిత్ శర్మ (234 ఇన్నింగ్స్ లో 18), దినేశ్ కార్తీక్ (253 ఇన్నింగ్స్ లో 18), పీయూష్ చావ్లా (92 ఇన్నింగ్స్ లో 16), సునీల్ నరైన్ (111 ఇన్నింగ్స్ లో 16) తర్వాతి స్థానాల్లో నిలిచారు. గతంతో విధ్వంసకరంగా ఆడుతాడని పదుల కోట్లలో తనను కొనుగోలు చేసిన ఫ్రాంచైజీలు.. 2024 సీజన్ ఫ్లాఫ్ షోతో అంతగా తనపై ఆసక్తి చూపించలేదు. దీంతో పంజాబ్ 4.2 కోట్లతో మ్యాక్సీని సొంతం చేసుకుంది. గతంలో కూడా పంజాబ్ తరపున మ్యాక్సీ ఆడాడు. మంగళవారం జరిగిన మ్యాచ్ లో ఆతిథ్య గుజరాత్ జెయింట్స్ పై పంజాబ్ కింగ్స్ 11 పరుగులతో విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్ చివరి దశలో ఇంపాక్ట్ ప్లేయర్ గా బరిలోకి దిగిన బౌలర్ విజయ్ కుమార్ వైశాక్ మ్యాచ్ ను పూర్తిగా టర్న్ చేశాడు. ఆఫ్ సైడ్ వైడ్ యార్కర్ ను టార్గెట్ చేసుకుని పదే పదే బంతులు విసురుతూ, గుజరాత్ బ్యాటర్లను అసహనానికి గురి చేశాడు. దీంతో పరుగుల రాక మందగించడంతో పంజాబ్ మ్యాచ్ లోకి వచ్చింది. తను వేసిన ఫస్ట్ రెండు ఓవర్లలో కేవలం 10 పరుగులు మాత్రమే ఇచ్చి సత్తా చాటాడు. దీంతో ఓడిపోతుందనుకున్న పంజాబ్ మ్యాచ్ ను గెలిచింది. టోర్నీలో చాలాకాలం నుంచి ఆడుతున్నప్పటికీ, సెంచరీ చేయలేదు.



17వ ఓవర్లోనే 90లోకి ప్రవేశించిన శ్రేయస్.. నిస్వార్థపూరిత బ్యాటింగ్ తో జట్టు గెలుపునకు కృషి చేశాడు. అతను కనుక సెంచరీ కోసం చూసి, కొన్ని బంతులు వేస్ట్ చేసినట్లయితే, పంజాబ్ 243 పరుగులు చేసి ఉండకపోయేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. తన తొలి ఐపీఎల్ సెంచరీని జట్టు కోసం త్యాగం చేసి శ్రేయస్ ను పొగుడుతున్నారు. ఏదేమైనా శ్రేయస్ నిజమైన కెప్టెన్స్ ఇన్నింగ్స్ ఆడాడని ప్రశంసిస్తున్నారు. ఈ విజయంతో ఈ సీజన్ లో వరుసగా నమోదైన మూడు ఆతిథ్య జట్ల విజయాల పరంపరకు బ్రేక్ వేసింది. పర్యాటక జట్టుగా గుజరాత్ లో ఆడిన పంజాబ్.. అక్కడ విజయం సాధించింది.

## సన్ రైజర్స్ తో మ్యాచ్ లో అందుబాటులో అవేశ్



లక్నో సూపర్ జెయింట్స్ జట్టు కు శుభవార్త. ఆ జట్టు స్టార్ పేసర్ అవేశ్ ఖాన్ తిరిగి జట్టులోకి చేరనున్నాడు. మోకాలి నొప్పితో బాధపడుతున్న అవేశ్.. తాజాగా బీసీసీఐ నిర్వహించిన ఫిట్ నెస్ టెస్టులో పాస్ అయినట్లు తెలుస్తోంది. దీంతో అతడిని ఐపీఎల్లో ఆడటానికి అనుమతి లభించింది. నికార్సైన బౌలర్లు లేక వెలవెలబోతున్న లక్నోకు తాజాగా అవేశ్ తిరిగి రావడం చాలా పెద్ద ప్లస్ పాయింట్. ఐపీఎల్లో ఆడిన విశేష అనుభవం అతని సొంతం. ఇక జాతీయ జట్టు తరపున గత నవంబర్ లో ను బరిలోకి దిగాడు. సౌతాఫ్రికా పర్యటనలో తను ఆడాడు. ఆ తర్వాత గాయంతో బాధపడుతున్నాడు. ఈక్రమంలోనే రంజీ ట్రోఫీలో మధ్యప్రదేశ్ ఆడిన చివరి మ్యాచ్ కు కూడా తను దూరమయ్యాడు. కుడి మోకాలిలో గాయం తిరగ బెట్టడంతో తను క్రికెట్ కు కొంతకాలంగా దూరమయ్యాడు. ప్రస్తుతం తను తిరిగి రావడంతో లక్నో ఊపిరి పీల్చుకున్నట్లు అయింది. మెగావేలంలో లక్నో పిక్ చేసిన చాలామంది ఆటగాళ్ల గాయాలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా బౌలర్లు దూరం కావడం పెద్ద మైనస్ పాయింట్ గా మారింది. స్పీడ్ స్టర్ మయాంక్ యాదవ్ మోకాలి గాయంతో బాధ పడుతూ చాలాకాలంగా క్రికెట్ దూరమయ్యాడు. ఈక్రమంలోనే అతనికి కాలి బొటనవేలికి గాయం అయింది. మరో పేసర్ ఆకాశ్ దీప్ ఆస్ట్రేలియా పర్యటనలో గాయపడ్డాడు.

సాయి సూర్య తెలుగు దిన పత్రిక
గురువారం 27 మార్చి 2025



# ఆ అందానికి ఎవరైనా ఫిదా అవ్వాలిందే..!



యంగ్ బ్యూటీ శ్రీలీల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ నటి తన అందంతో ఎంతో మంది మదిని దోచింది. పెళ్లిసందడి సినిమాతో తెలుగు వెండితెరపైకి అడుగు పెట్టి తన గ్లామర్‌తో ఆకట్టుకుంది. అంతే కాకుండా మొదటి సినిమాతోనే మంచి ఫ్యాన్ బేస్ సొంతం చేసుకుంది ఈ నటి. ఈ మూవీ తర్వాత శ్రీలీలకు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. ముఖ్యంగా రవితేజ ధమాక సినిమాతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ సినిమాలో ఈ అమ్మడు డ్యాన్స్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. ఇక ఈ సినిమా తర్వాత శ్రీలీల గుంటూరు కారం, స్కంద, భగవంత్ కేసరి, ఎక్స్ టార్డినరీ బ్యాన్ ఇలా వరస సినిమాలు చేసింది. కానీ ఈ ముద్దుగుమ్మకు అదృష్టం మాత్రం కలిసి రాలేదనే చెప్పాలి. వరసగా ఆఫర్స్ వచ్చినా అవి బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అవ్వడంతో ఒక్కసారిగా శ్రీలీల క్రేజ్ తగ్గిపోయింది. దీంతో అవకాశాలు కూడా అంతగా లేకపోవడంతో ఈ అమ్మడు కాస్త సైలెంట్ అయ్యింది. పుష్ప 2 సినిమాలో కిసక్కీ అంటూ తన డ్యాన్స్ గ్లామర్‌తో తెలుగు అభిమానులను పలకరించిన శ్రీలీల మరోసారి రాబిన్ హుడ్ మూవీ ద్వారా థియేటర్లో సందడి చేయడానికి రెడీ అయిపోయింది. అయితే తాజాగా ఈ సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొన్న శ్రీలీల స్కైబ్లూ కలర్ చీరలో కనిపించి స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. ఈ శారీలో ఈ ముద్దుగుమ్మ అందాలను చూస్తే ఎవ్వరైనా సరే ఫిదా అవ్వాల్సిందే. అంతలా తన గ్లామర్‌తో ఆకట్టుకుంది కిసక్కీ బ్యూటీ. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇక ఈ ఫొటోస్ చూసిన నెటిజన్స్ నీలిరంగు చీరలో చందమామలా చాలా అందంగా ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# మోహన్‌లాల్ పూజలపై ముస్లింలు ఆగ్రహం



ఇద్దరు దక్షిణాది సూపర్‌స్టార్లే. చాలామంది వాళ్లిద్దరు ఇండస్ట్రీలో ప్రత్యర్థులని పొరపడుతారు.. కాని ఇద్దరు ఆప్తమిత్రులు మమ్ముటి , మోహన్‌లాల్ ఫ్రెండ్‌షిప్ విషయంలో కొత్త వివాదం తెరపైకి వచ్చింది. అనారోగ్యంతో బాధపడుతున్న మమ్ముట్టి తొందరగా కోలుకోవాలని శబరిమల అయ్యప్ప ఆలయంలో మోహన్‌లాల్ పూజలు చేయడంపై వివాదం రాజుకుంది. శబరిమలలో మోహన్‌లాల్ పూజలు చేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో ఆయనపై ముస్లిం సంస్థలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మమ్ముటి ముస్లిం.. ఆయన అసలు పేరు మహ్మద్ కుట్టి.. అలాంటప్పుడు ఆయన వేగంగా కోలుకోవాలని అల్లానే ప్రార్థించాలి .. కాని అయ్యప్పస్వామిని ఎలా మోహన్‌లాల్ వేడుకుంటారని కొన్ని ముస్లిం సంస్థలు ప్రశ్నిస్తున్నాయి. శబరిమలలో మోహన్‌లాల్ ఆయన కోసం ప్రత్యేక పూజలు చేయడాన్ని తప్పుపడుతున్నాయి. వాస్తవానికి చాలామంది అభిమానులు మోహన్‌లాల్ తీరును ప్రశంసించారు. కాని కొంతమంది ఇస్లామిక్ పద్దతులను అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే తనపై విమర్శలు చేస్తున్న వాళ్ల తీరుపై మండిపడ్డారు మోహన్‌లాల్. మమ్ముట్టి తనకు ఆప్తమిత్రుడని , అలాంటప్పుడు ఆయన ఆరోగ్యం కోసం పూజలు చేస్తే ఎలా తప్పు అవుతుందని ప్రశ్నించారు. మమ్ముట్టి అనారోగ్యం నుంచి వేగంగా కోలుకుంటున్నారని తెలిపారు.. మమ్ముట్టి ఆరోగ్యంపై గత కొంతకాలంగా సంచలన వార్తలు వెలుగు లోకి వస్తున్నాయి. మమ్ముట్టి క్యాన్సర్‌తో బాధపడుతున్నారని పుకార్లు షికార్లు చేశాయి. అయితే ఈ వార్తలు అవాస్తవమని వివరణ ఇచ్చారు మమ్ముట్టి.. ప్రస్తుతం తాను రంజాన్ ఉపవాస దీక్షలో ఉన్నట్టు స్టేట్‌మెంట్ ఇచ్చారు.



మాస్ మాహారాజా రవితేజ నటించిన మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయ్యింది. కానీ ఈ బ్యూటీ మాత్రం స్పెషల్ అట్రాక్షన్ అయ్యింది. తెలుగులో చేసిన ఒక్క సినిమా నిరాశపరిచింది కానీ... ఈ అమ్మడు స్పీడ్ మాత్రం మాములుగా లేదు. చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ చూస్తుండగానే స్టార్ బ్యూటీలను వెనక్కు నెట్టేస్తోంది. ప్రస్తుతం ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది టాలీవుడ్ అవుతోంది ఈ బ్యూటీ. ఫస్ట్ సినిమాతోనే యాక్టింగ్, గ్లామర్ పరంగా మంచి మార్కులే కొట్టేసిన ఈ వయ్యారి.. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ సరసన కాంత సినిమాలో నటిస్తుంది. అలాగే విజయ్ దేవరకొండ జోడిగా కింగ్ డమ్ మూవీ చేస్తుంది. ఇవే కాకుండా తెలుగులో మరిన్ని ఆఫర్స్ కొట్టేసింది. ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేనితో కలిసి కొత్త ప్రాజెక్ట్ చేయనున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి ఈ ఏడాదిలోనే ఏకంగా మూడు సినిమాలో అడియన్స్ ముందుకు రానుంది ఈ వ్యయారి. కింగ్ డమ్ సినిమాలో మేలో రిలీజ్ కానుంది. రామ్ పోతినేనితో చేస్తోన్న సినిమా షూటింగ్ వేగంగా జరుగుతుంది. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే నటిస్తోన్న కాంత మూవీ ఈ ఏడాది చివర్లో విడుదల కానున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాదిలోనే మూడు సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సందడి చేయనుంది.

**ఒక్క ఏడాదిలో భాగ్యశ్రీ బోర్సే మూడు సినిమాలు**

# జపాన్‌లో దేవర సెలబ్రేషన్స్‌లో ఎన్టీఆర్ సందడి



జూనియర్ ఎన్టీఆర్ టైటిల్ రోల్‌లో నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం దేవర. కొరటాల శివ దర్శకత్వం వహించిన ఈ మూవీ రెండు పార్టులుగా తెరకెక్కుతుండగా.. దేవర పార్టు 1 గతేడాది సెప్టెంబర్ 27న థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలై సూపర్ హిట్ టాక్ తెచ్చుకోవడమే కాకుండా దాదాపు రూ.500 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఇప్పుడు ఇదే సినిమాను జపాన్‌లో విడుదల చేస్తున్నారు మేకర్స్. ఎన్టీఆర్ గత చిత్రాలకు జపాన్‌లో మంచి క్రేజ్ ఉందన్న విషయం తెలిసిందే. ఇప్పటికే అక్కడ విడుదలైన బాద్‌షాతో పాటు ఆర్ఆర్ఆర్ చిత్రాలు మంచి కలెక్షన్లు సాధించాయి. ఈ నేపథ్యంలోనే దేవర సినిమాను జపాన్‌లో మార్చి 28న గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా జపాన్‌కి వెళ్లిన ఎన్టీఆర్ దర్శకుడు కొరటాల శివ.. జపాన్ అభిమానులను కలవడంతో పాటు అక్కడి స్థానిక మీడియాలలో దేవర ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు. అయితే జపాన్ ప్రజల ప్రేమకు ఫిదా అయిన తారక్ తాజాగా వారితో ఉన్న ఒక వీడియోను ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. మీ ప్రేమతో నా మనసు నిండిపోయింది. జపనీస్ ప్రేక్షకులు మార్చి 28 నుండి సినిమా హాళ్లలో "దేవర"ని అనుభవించడానికి నేను వేచి ఉండలేను

# మురుగదాస్‌ను ఎత్తుకున్న సల్మాన్, అమీర్‌ఖాన్




ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న టాప్ సెలబ్రిటీల్లో ముందు వరుసలో ఉంటారు బాలీవుడ్ స్టార్ యాక్టర్లు అమీర్ ఖాన్, సల్మాన్‌ఖాన్, కోలీవుడ్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్. ఈ ముగ్గురూ ప్రస్తుతం తమ తమ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. కాగా బిజీ షెడ్యూల్‌తో ఉన్న ఈ ముగ్గురూ ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే ఎలా ఉంటుంది.. మూవీ లవర్స్, అభిమానులకు మాత్రం విజువల్ ఫీస్టే అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. కాగా ఓ వైపు అమీర్‌ఖాన్ మరోవైపు సల్మాన్ ఖాన్ ఏఆర్ మురుగదాస్‌ను ఎ త్తుకొని చిరునవ్వులు చిందిస్తున్న స్టిల్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. సల్మాన్‌ఖాన్- మురుగదాస్ కాంబోలో వస్తోన్న సికిందర్. ప్రపంచవ్యాప్తంగా 2025 ఈద్ కానుకగా మార్చి 30న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. సికిందర్ ప్రమోషన్స్‌లో భాగంగా ముగ్గురూ ఇలా సందడి చేశారు. ఇప్పుడీ ఫొటో నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. తమ అభిమాన నటీనటులు, దర్శకుడిని ఒకే ఫ్రేమ్‌లో చూసిన ఫాలోవర్లు ఆనందంలో మునిగితేలుతున్నారు. సికిందర్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. కాజల్ అగర్వాల్ మరో కీ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తుండగా.. సత్యరాజ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. సమాజంలోని అవినీతి, నేరాలకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తి కథ నేపథ్యంలో ఈ సినిమా రాబోతుందని ఇన్‌సైడ్ టాక్.

Printed Published and owned by Polagoni Rajesh Printed at PMRPublications, Ranga Reddy (Dist), Telangana 50150. at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh. www.sai suryaadaily.com